# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09 సంచిక : 168 పేజిలు : 08, వెల రూ. 5రూ/ గురువారం- 26 - జూన్- 2025

## దమ్ముంటే ఎన్నికలకు సిద్ధం కావాలి: రేవంత్‌కు మధుసూదనాచారి సవాల్




## కల సాకారం చేసుకుంటున్న తెలుగమ్మాయి - అంతరిక్ష యాత్ర చేయనున్న జాహ్నవి

తొలి భారతీయ మహిళగా ఘనత - దేశంలోనే అతి చిన్న

వయసులో అడ్వాన్స్?డ్? స్కూబా డైవర్?

కల సాకారం చేసుకుంటున్న తెలుగమ్మాయి

ఢిల్లి : 'అమ్మమ్మా, ఆ చంద్రుడు, నేను ఎక్కడికి వెళ్ళినా, అక్కడికే వస్తున్నాడు?' 'నిన్ను తన దగ్గరకు రమ్మని పిలుస్తున్నాడు లేమ్మా' చిన్నారి అడిగిన ప్రశ్నకు బామ్మ ఇలా సరదాగా సమాధానమిచ్చింది. కానీ ఆ పాప మాత్రం దాన్ని సరాదాగా తీసుకేలేదు. అంతరిక్షంలోకి అడుగు పెట్టాలని, చుక్కల అంచులను తాకాలని అనుకుంది. అనుకున్నట్టుగానే కల సాకారం చేసుకుంటోంది జాహ్నవి దంగేటి. తాజాగా అంతరిక్ష యాత్ర చేసే అవకాశాన్ని దక్కించుకున్న తెలుగమ్మాయి. అమ్మమ్మ మాట, తను చెప్పే చంద్రుడు - పేదరాసి పెద్దమ్మ కథల పుణ్యమో ఆ చిన్నారికి చంద్రుడిపై ఆసక్తి కలిగింది. నేను అక్కడికి వెళ్లి, పేదరాసి పెద్దమ్మ ఇచ్చే బహుమతులు తెచ్చుకోవాలి అనుకునేదాన్ని: మిగతా..2లో



## మళ్లీ అణ్వాయుధ కార్యక్రమాలు చేపడితే తీవ్ర పరిణామాలు

ఇరాన్ యురేనియం శుద్ధిపై అమెరికా

అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర హెచ్చరిక

అణ్వాయుధాల జోలికి వెళ్తే మళ్లీ దాడులు తప్పవని వెల్లడి

ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధ విరమణకు

పుతిన్ సాయాన్ని తిరస్కరించిన ట్రంప్

రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు

పలుకుతానని ట్రంప్ ప్రకటన

ఇరాన్ తన యురేనియం శుద్ధి కార్యక్రమాలను తక్షణమే నిలిపివేయాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా హెచ్చరించారు. మిగతా..2లో



## చట్టపరంగా బంకచర్లను అడ్డుకుంటాం



ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానంతో ఎస్ఎల్‌బీసీ పనులు

పునరుద్ధరిస్తామని వెల్లడించారు.

రాష్ట్ర నీటిపారుదల శాఖకు ఇద్దరు సైనికాధికారులని

కేటాయించామని అన్నారు.

టన్నేల్ నిర్మాణంలో నిష్ణాతులైన వారి

నియామకానికి కసరత్తు చేస్తున్నామని అన్నారు.

హైదరాబాద్: జలసౌధలో నీటిపారుదల శాఖ అధికారులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇవాళ(బుధవారం) సమీక్ష సమావేశం నిర్వహించారు. బంకచర్లతో సహా పలు కీలక అంశాలపై మంత్రి ఉత్తమ్ సుదీర్ఘంగా చర్చించారు. ఈ క్రమంలో అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. మిగతా..2లో

## కేసీఆర్ వల్లే రేవంత్ రెడ్డి సీఎం అయ్యారు

ఆరు గ్యారెంటీల అమలుపై అసెంబ్లీలో చర్చకు

రావాలని రేవంత్ కు కవిత సవాల్

మహిళలను కాంగ్రెస్ మోసం చేసిందని ఆరోపణ

గోదావరి జలాలను చంద్రబాబుకు

రేవంత్ గిఫ్ట్ గా ఇచ్చారని విమర్శ


హైదరాబాద్ : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు తీరు, మిగతా..2లో



## ముఖ్యమంత్రి రేవంత్‌కి బ్రిటన్ మాజీ

# ప్రధాని టోనీ బ్లెయిర్ లేఖ

- 'తెలంగాణ రైజింగ్ 2047' దార్శనికతకు ప్రశంస
- ఇటీవల ఢిల్లీలో రేవంత్‌తో టోనీ బ్లెయిర్ భేటీ
- పెట్టుబడులు, ఐటీ, ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యాలపై చర్చ
- టోనీ బ్లెయిర్ ఇన్స్టిట్యూట్‌తో తెలంగాణ ప్రభుత్వ ఒప్పందం
- తెలంగాణ విజన్‌కు సంపూర్ణ సహకారం అందిస్తామన్న బ్లెయిర్


మిగతాది 2లో

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బ్రిటన్ మాజీ ప్రధానమంత్రి టోనీ బ్లెయిర్ అభినందనలు తెలుపుతూ లేఖ రాశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న 'తెలంగాణ రైజింగ్-2047' దార్శనిక ప్రణాళిక తనను ఎంతగానో ఆకట్టుకుందని ఆయన పేర్కొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని

# మంత్రి లోకేశ్ పిలుపు

- మచిలీపట్నం గెలుపు రాష్ట్రవ్యాప్త విజయానికి నాంది అని వ్యాఖ్య
- మనపై బాధ్యత ఉంచారు, ఒళ్లు దగ్గర పెట్టుకుని పనిచేయాలి
- గత ప్రభుత్వ వేధింపులను గుర్తుచేస్తూ, పార్టీ కార్యకర్తల త్యాగాలకు వందనం
- ఈ ఏడాదే నిరుద్యోగ భృతి, 16 వేల ఉపాధ్యాయ పోస్టుల భర్తీ ప్రకటన
- జూలై 2 నుంచి 'సుపరిపాలనలో-తొలి అడుగు' ఇంటింటి ప్రచారం
- వైసీపీ నేతలు ఇంకా అహంకారంతోనే ఉన్నారని విమర్శ



అమరావతి : రాష్ట్ర ప్రజలు కూటమి ప్రభుత్వంపై ఎంతో నమ్మకంతో గొప్ప బాధ్యతను అప్పగించారని, వారి నమ్మకాన్ని నిలబెడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేయాలని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మచిలీపట్నం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మచిలీపట్నం అంటే తెలుగుదేశం పార్టీ అని, ఇక్కడ గెలిచినప్పుడే రాష్ట్రవ్యాప్తంగా విజయం ఖాయమైందని ఆయన అన్నారు. గత ప్రభుత్వ హయాంలో మంత్రి కొల్లు రవీంద్రపై ఎన్ని అక్రమ కేసులు పెట్టినా, ఆయన పార్టీ కోసం, చంద్రబాబు నాయుడు కోసం ధైర్యంగా నిలబడ్డారని లోకేశ్ ప్రశంసించారు. అదేవిధంగా, మచిలీపట్నంలో అనేక వేధింపులు ఎదుర్కొన్నప్పటికీ, పార్టీ ఇచ్చిన ప్రతి పిలుపునూ అందుకుని, కార్యక్రమాలను మిగతా..2లో

## కేంద్ర కేబినెట్‌లో చంద్రబాబు,లోకేష్‌ను

# మెచ్చుకున్న ప్రధాని

### యోగాంధ్ర కార్యక్రమం ఊహించని విధంగా జరిగిందన్నారు.

- యోగాంధ్రను విజయవంతం చేసినందుకు చంద్రబాబు, లోకేష్‌లను కేబినెట్ మంత్రుల ముందు ప్రధాని మోదీ మెచ్చుకున్నారు.
- యోగాంధ్రను ప్రెస్టేజ్‌గా తీసుకుని చంద్రబాబు, లోకేష్ చేయడం నిజంగా అభినందనీయమని కొనియాడారు.
- యోగాంధ్ర విజయాన్ని అందరూ స్టడీ చేయాలని కేంద్ర మంత్రులకు తెలియజేశారు.





న్యూఢిల్లీ, జూన్ 25: ఏపీలో కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన యోగాంధ్రపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రశంసల జల్లు కురిపించారు.

- యోగాంధ్ర విజయాన్ని అందరూ స్టడీ చేయాలని కేంద్ర మంత్రులకు తెలియజేశారు. మిగతా..2లో

## నాపై నమోదైన కేసు కొట్టేయండి

# హైకోర్టులో జగన్ క్వాష్ పిటిషన్

- సింగయ్య మృతి కేసులో హైకోర్టులో జగన్ క్వాష్ పిటిషన్
- హైకోర్టులో పిటిషన్ వేసిన జగన్‌తో పాటు ఇతర నిందితులు
- పిటిషన్‌పై రేపు విచారణ చేస్తామన్న హైకోర్టు


2లో

అమరావతి : సింగయ్య మృతి కేసులో వైఎస్సార్సీపీ అధ?యక్షుడు జగన్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసుతో తమకు సంబంధం లేదంటూ తనపై నమోదైన కేసును కొట్టేయాలని కోరుతూ హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ పై రేపు (గురువారం) విచారిస్తామని న్యాయస్థానం తెలిపింది. పల్నాడు జిల్లా రెంటపాళ్ల పర్యటన సందర్భంగా గుంటూరులో ర్యాలీ నిర్వహించగా ఏటుకూరు బైపాస్ ఆంజనేయస్వామి విగ్రహం వద్ద జగన్ ప్రయాణిస్తున్న వాహనం కింద నలిగి సింగయ్య మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై నల్లపాడు పోలీసులు కేసు నమోదు చేశారు.

## యోగాంధ్ర లాంటి భారీ కార్యక్రమాన్ని

# ఎప్పుడూ చూడలేదు: ప్రధాని మోదీ

- యోగాంధ్రపై కేంద్ర కేబినెట్ సమావేశంలో చర్చ
- ఏపీ ప్రభుత్వం అద్భుతంగా చేసిందని ప్రధాని మోదీ ప్రశంసలు
- యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేశారని సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్?ను కేబినెట్ భేటీలో మెచ్చుకున్నారు.
- నిర్వాసితుల పునరావాసానికి రూ.5,940 కోట్లు: పుణెలో మెట్రో రైలు విస్తరణకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది.



ఢిల్లి : యోగాంధ్ర లాంటి భారీ కార్యక్రమాన్ని తానెప్పుడూ చూడలేదని ప్రధాని మోదీ అన్నారు. కేంద్ర కేబినెట్ సమావేశంలో యోగాంధ్ర అంశాన్ని ప్రస్తావించిన ప్రధాని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అద్భుతంగా చేసిందని ప్రశంసలు కురిపించారు. యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేశారని సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్?ను కేబినెట్ భేటీలో మెచ్చుకున్నారు. చంద్రబాబు, లోకేశ్?ను చూసి మిగతా నేతలు నేర్చుకోవాలని ప్రధాని సూచించారు. నెలపాటు యోగా కార్యక్రమాల నిర్వహణ మర్చిపోలేని అనుభూతి అని మోదీ చెప్పారు. యోగాంధ్ర నిర్వహణపై నివేదిక ఇవ్వాలని మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

## యోగాంధ్ర లాంటి భారీ కార్యక్రమాన్ని

# ఎప్పుడూ చూడలేదు: ప్రధాని మోదీ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరామని నివేదిక వచ్చాక మిగతా రాష్ట్రాలకు పంపి స్టడీ చేయాలని చెబుతామని ప్రధాని తెలిపారు. యోగాంధ్ర విజయాన్ని అందరూ స్టడీ చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. 11 ఏళ్లుగా అనేకచోట్ల యోగా కార్యక్రమాల్లో పాల్గొన్నానని అయితే ఎక్కడారాని అనుభూతి యోగా డే రోజు విశాఖలో వచ్చిందని ప్రధాని మోదీ కేబినెట్ సహచరులతో ఆనందాన్ని పంచుకున్నారు. నిర్వాసితుల పునరావాసానికి రూ.5,940 కోట్లు: పుణెలో మెట్రో రైలు విస్తరణకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. రూ.3,626 కోట్లతో నిర్మాణం చేపట్టేందుకు పచ్చజెండా ఊపింది. అలాగే, ఝరియా బొగ్గు గనుల నిర్వాసితుల పునరావాసానికి రూ.5,940 కోట్లు కేటాయించింది. ఆగ్రాలో రూ.111.5 కోట్లతో అంతర్జాతీయ పొటాటో ప్రాంతీయ కేంద్రం ఏర్పాటుకు ఆమోదం తెలిపింది.

## కేంద్ర కేబినెట్‌లో చంద్రబాబు, లోకేష్‌ను మెచ్చుకున్న ప్రధాని

ఈరోజు (బుధవారం) జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో యోగాంధ్ర ప్రస్తావనకు వచ్చింది. యోగాంధ్ర విజయవంతంమైందని కేబినెట్‌లో ప్రధాని ప్రశంసించారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రి లోకేష్ యోగాంధ్రను విజయవంతం చేశారని తెలిపారు. యోగాంధ్రను విజయవంతం చేసినందుకు చంద్రబాబు, లోకేష్‌లను కేబినెట్ మంత్రుల ముందు మెచ్చుకున్నారు ప్రధాని. యోగాంధ్ర కార్యక్రమం ఊహించని విధంగా జరిగిందన్నారు. ఇప్పటి వరకూ తాను ఎన్నో కార్యక్రమాలను చూశానని... కానీ యోగాంధ్రలాంటి అతి భారీ కార్యక్రమాన్ని చూడలేదన్నారు. యోగాంధ్రను ప్రెస్టేజ్‌గా తీసుకుని చంద్రబాబు, లోకేష్ చేయడం నిజంగా అభినందనీయమని కొనియాడారు. ఏపీలో నెల రోజుల పాటు యోగాంధ్రను నిర్వహించడం అన్నది మర్చిపోలేని విషయమన్నారు. అసలు 30 రోజుల పాటు సమాజంలోని అన్ని వర్గాల వారిని కలిపి యోగాంధ్రను ఎలా చేశారో నివేదిక ఇవ్వాలని ఏపీని కోరినట్లు కేబినెట్ సమావేశంలో మోదీ తెలిపారు. ఏపీ నుంచి యోగాంధ్రపై నివేదిక వచ్చిన తరువాత దాన్ని అన్ని రాష్ట్రాలకు పంపనున్నట్లు చెప్పారు. ఒక మంచి కార్యక్రమాన్ని ఎలా విజయవంతం చేయాలో చంద్రబాబు, లోకేష్‌ను చూసి మిగతా వారంతా నేర్చుకోవాలని సూచించారు. యోగాంధ్ర విజయాన్ని అందరూ స్టడీ చేయాలని కేంద్ర మంత్రులకు తెలియజేశారు. యోగాంధ్రకు రెండు గిన్నీస్ రికార్డులతో పాటు పలు రికార్డులు రావడం కూడా సంతోషంగా ఉందని కేబినెట్ సమావేశంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చెప్పుకొచ్చారు.

## మళ్లీ అణ్వాయుధ కార్యక్రమాలు చేపడితే తీవ్ర పరిణామాలు

టెహ్రాన్ మరోసారి అణ్వాయుధ కార్యక్రమాల దిశగా అడుగులు వేస్తే తీవ్ర పరిణామాలు తప్పవని, దాడులు చేయడానికి కూడా వెనుకాడబోమని ఆయన స్పష్టం చేశారు. ఇరాన్ మద్దతు ఉన్న సాయుధ ముఠాల ఆర్థిక వనరులను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ దాడులను ముమ్మరం చేసిన ప్రస్తుత తరుణంలో ట్రంప్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. ఇటీవల ఇజ్రాయెల్ వాయుసేన దక్షిణ లెబనాన్‌లో జరిపిన దాడిలో అల్ సాదిక్ కరెన్సీ ఎక్స్ఛేంజి అధిపతి అబ్దుల్లా బక్రి హతమయ్యారు. ఇరాన్‌కు చెందిన ఖుద్స్ ఫోర్స్ నుంచి హెజ్‌బొల్లాకు నిధులు మళ్లించడంలో ఈ సంస్థ కీలక పాత్ర పోషిస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ట్రంప్ హెచ్చరికలు ఇరాన్‌పై మరింత ఒత్తిడిని పెంచేవిగా ఉన్నాయి. మరోవైపు, డొనాల్డ్ ట్రంప్ సామాజిక మాధ్యమాల్లో చేసిన ఒక పోస్ట్ కూడా చర్చనీయాంశమైంది. "ఇరాన్, ఇజ్రాయెల్ రెండు దేశాలు కూడా యుద్ధం ఆగాలని సమానంగా కోరుకున్నాయి. ఇరాన్ అణుకేంద్రాలు, అణు సామర్థ్యాలను ధ్వంసం చేయడం నాకు దక్కిన గొప్ప గౌరవంగా భావిస్తున్నాను. ఆ తర్వాతే యుద్ధాన్ని ఆపాను'' అని ట్రంప్ ఆ పోస్ట్‌లో పేర్కొన్నారు.

### పుతిన్ సాయాన్ని తిరస్కరించా: ట్రంప్

ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో కాల్పుల విరమణకు తాను మధ్యవర్తిత్వం వహించి సాయం చేస్తానని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రతిపాదించినట్లు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. అయితే, ఆ ప్రతిపాదనను తాను సున్నితంగా తిరస్కరించినట్లు తెలిపారు. నెదర్లాండ్స్‌లో త్వరలో ప్రారంభం కానున్న నాటో సదస్సుకు వెళుతున్న సందర్భంగా 'ఎయిర్‌ఫోర్స్ వన్' విమానంలో ఆయన జర్నలిస్టులతో ఈ విషయాలను పంచుకున్నారు. "రష్యాతో ఒక ఒప్పందం కుదుర్చుకోవాలని నేను భావిస్తున్నాను. ఇటీవల పుతిన్ నాకు ఫోన్ చేసి 'ఇరాన్ యుద్ధం విషయంలో మీకు ఏమైనా సాయం చేయమంటారా?' అని అడిగారు. ఇరాన్ విషయంలో నాకు మీ సహాయం అవసరం లేదని స్పష్టంగా చెప్పాను. మీ (రష్యా) విషయంలోనే నాకు సహాయం కావాలి" అని పుతిన్‌తో అన్నట్లు ట్రంప్ వివరించారు. నాటో సదస్సులో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో భేటీ అయ్యే అవకాశాలున్నాయని కూడా ట్రంప్ తెలిపారు. ప్రస్తుతం జెలెన్‌స్కీ ఎన్నడూ లేనంత క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నారని ఆయన అభిప్రాయపడ్డారు. గత మూడేళ్లుగా కొనసాగుతున్న రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి త్వరలోనే ముగింపు పలికి, ఇరు దేశాల మధ్య శాంతి ఒప్పందం కుదిర్చేందుకు కృషి చేస్తానని ట్రంప్ ప్రకటించారు. గత వారంలోనే ఈ యుద్ధంలో సుమారు ఆరు వేల మంది సైనికులు మరణించినట్లు ఆయన పేర్కొన్నారు.

## చట్టపరంగా బంకచర్లను అడ్డుకుంటాం: మంత్రి ఉత్తమ్

ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. చట్టపరంగా బంకచర్లను అడ్డుకుంటామని అన్నారు. ఈ నెల 30వ తేదీన ప్రజాభవన్‌లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తామని తెలిపారు. మేడిగడ్డ, అన్నారం,సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణకు ఎన్డీఎస్ఏ కన్సల్టెంట్‌గా వ్యహరిస్తోందని చెప్పారు. సత్వరమే నాగార్జునసాగర్‌లో పూడిక తీతకు ఆదేశాలు ఇచ్చారు. నీటిపారుదల శాఖాలో పదోన్నతులు, బదిలీలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానంతో ఎస్ఎల్‌బీసీ పనులు పునరుద్ధరిస్తామని చెప్పారు. రాష్ట్ర నీటిపారుదల శాఖకు ఇద్దరు సైనికాధికారులని కేటాయించామని అన్నారు. టన్నెల్ నిర్మాణంలో నిష్ణాతులైన వారి నియామకానికి కసరత్తు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. అంతర్జాతీయ స్థాయిలో పేరుగాంచిన టన్నెల్ నిపుణులు కల్నల్ పరిక్షిత్ మెహరా జులైలో చేరారని తెలిపారు. నీటిపారుదల శాఖా సలహాదారుడిగా జనరల్ హార్పల్ సింగ్‌కు ఆహ్వానం పలుకుతున్నామని చెప్పారు. భారత సైన్యంలో ఇంజినీర్ ఇన్ చీఫ్‌గా జనరల్ హార్పల్ సింగ్ పనిచేశారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# కేసీఆర్ వల్లే రేవంత్ రెడ్డి సీఎం అయ్యారు

మహిళలకు చేసిన వాగ్దానాలపై చర్చించేందుకు అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సవాల్ విసిరారు. ఇదే సమయంలో, పెన్షన్ల పెంపుదల వంటి హామీలను నెరవేర్చాలని కోరుతూ ఏఐసీసీ అగ్రనేత సోనియా గాంధీకి పోస్టుకార్డులు పంపే ఉద్యమానికి ఆమె శ్రీకారం చుట్టారు. గోదావరి జలాల అంశంపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసరడంపై కవిత స్పందిస్తూ... "యస్.. అసెంబ్లీలో కచ్చితంగా చర్చిద్దాం. అయితే, ఆరు గ్యారెంటీల అమలు, మహిళలను మోసం చేసిన అంశాలపై కూడా చర్చ జరగాలి" అని డిమాండ్ చేశారు. కేసీఆర్ దమ్ము ఏమిటో అసలైన కాంగ్రెస్ పార్టీకి తెలుసు కాబట్టే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, తెలంగాణ వచ్చింది కాబట్టే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కాగలిగారని ఆమె అన్నారు. ఈ విషయాన్ని విస్మరించి రేవంత్ రెడ్డి మాట్లాడటం బాధాకరమని, ఆయన మరింత హుందాగా వ్యవహరించాలని సూచించారు. చంద్రబాబును రేవంత్ పిలిచి హైదరాబాద్ బిర్యానీ తినిపించి, గోదావరి నీళ్లను కానుకగా ఇచ్చారని కవిత ఆరోపించారు. రేవంత్ రెడ్డికి అబద్ధాలు చెప్పడం పరిపాటిగా మారిందని, 2016లో పోలవరం, బనకచర్ల అంశమే లేదని ఆమె వ్యాఖ్యానించారు. కేసీఆర్ కలలో కూడా తెలంగాణకు నష్టం తలపెట్టరని కవిత స్పష్టం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండా ఎన్నికలకు వెళ్తే కాంగ్రెస్ పార్టీని ప్రజలు క్షమించరని ఆమె హెచ్చరించారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ నాయకులు సోనియా గాంధీ సంతకంతో కూడిన గ్యారెంటీ కార్డులను ఇంటింటికీ పంపిణీ చేశారని కవిత గుర్తు చేశారు. సోనియా గాంధీ ముఖం చూసి ఓట్లేసిన మహిళలను, వృద్ధులను, వికలాంగులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆమె ధ్వజమెత్తారు. ఇచ్చిన హామీల ప్రకారం పెన్షన్ల మొత్తాన్ని పెంచేలా సీఎం రేవంత్ రెడ్డికి ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ వేలాది పోస్టుకార్డులను సోనియా గాంధీకి పంపుతున్నామని తెలిపారు. "కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు పూర్తయినా ఇచ్చిన హామీలు అమలు చేయలేదు. వృద్ధులకు రూ.2 వేల పెన్షన్ ను రూ.4 వేలకు పెంచుతామన్న హామీని విస్మరించారు. వికలాంగుల పెన్షన్ ను రూ.4 వేల నుంచి రూ.6 వేలకు పెంచకుండా మోసం చేశారు. మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామన్న హామీ ఏమైంది?" అని కవిత ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ హామీలన్నింటినీ తక్షణమే నెరవేర్చాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ పోస్టుకార్డుల ఉద్యమం ద్వారా ప్రభుత్వానికి తమ నిరసన తెలియజేస్తామని కవిత పేర్కొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్‌కి బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్ లేఖ



ఈ బృహత్తర లక్ష్య సాధనకు తమవంతు సహకారం అందిస్తామని కూడా బ్లెయిర్ హామీ ఇచ్చారు. కొన్ని రోజుల క్రితం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనకు వెళ్లినప్పుడు టోనీ బ్లెయిర్‌తో సమావేశమైన విషయం తెలిసిందే. ఆ భేటీ సందర్భంగా, తెలంగాణ రాష్ట్రాన్ని 2047 నాటికి అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలపాలనే లక్ష్యంతో రూపొందించిన 'తెలంగాణ రైజింగ్ విజన్ 2047' గురించి రేవంత్ రెడ్డి ఆయనకు వివరించారు. ముఖ్యంగా రాష్ట్రానికి భారీగా పెట్టుబడులను ఆకర్షించడం, ఐటీ రంగాన్ని మరింత విస్తరించడం, తెలంగాణ ఆర్థిక వ్యవస్థను ట్రిలియన్ డాలర్ల స్థాయికి చేర్చడం వంటి కీలక లక్ష్యాలపై వారి మధ్య చర్చ జరిగింది. ఈ చర్చల నేపథ్యంలోనే టోనీ బ్లెయిర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ ఛేంజ్ సంస్థకు, తెలంగాణ ప్రభుత్వానికి మధ్య ఒక అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదిరింది. 'తెలంగాణ రైజింగ్ విజన్ 2047' రూపకల్పన, దాని సమర్థవంతమైన అమలుకు సంబంధించి ఇరు పక్షాల ప్రతినిధులు ఒక లెటర్ ఆఫ్ ఇంటెంట్‌ను కూడా మార్చుకున్నారు. తాజాగా, ఈ ఒప్పందం, చర్చల కొనసాగింపుగా టోనీ బ్లెయిర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. 'తెలంగాణ రైజింగ్ 2047' దార్శనికత పట్ల తన ప్రగాఢమైన అభినందనలు వ్యక్తం చేస్తూ, ఈ లక్ష్య సాధనలో తమ ఇన్‌స్టిట్యూట్ ద్వారా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధి పట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వం చూపుతున్న నిబద్ధతను బ్లెయిర్ కొనియాడారు.

# కల సాకారం చేసుకుంటున్న తెలుగమ్మాయి

# - అంతరిక్ష యాత్ర చేయనున్న జాహ్నవి

మొదటి పేజి తరువాయి

పెద్దయ్యాక ఏమవుతావని ఎవరైనా అడిగినప్పుడల్లా చంద్రుడి మీదకు వెళ్తాననేదాన్ని. ఒక పెద్ద నిచ్చెనతో ఎక్కేస్తా అనీ చెప్పేదాన్ని. అలాంటి నాకు 11 సంవత్సరాల వయసులో నాసా పరిచయమైంది' అని గుర్తు చేసుకుంది జాహ్నవి. ఈమెది పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు. అమ్మానాన్నలు శ్రీనివాస్, పద్మశ్రీ.

### కల సాకారం చేసుకుంటున్న తెలుగమ్మాయి



తన కల దిశగా ప్రయాణం: వ్యోమగామి అవ్వాలన్న లక్ష్యం ఏర్పడ్డాక దాని గురించి సమాచారం సేకరించడం మొదలు పెట్టాను. 16 సంవత్సరాల వయసులో 'ఇస్రో వరల్డ్ స్పేస్ వీక్?' లో పాల్గొంది. అక్కడ ఎంపికైన 2000 ప్రాజెక్టుల్లో తనదీ ఒకటి. అలా ఆ చిన్నారి తన కల దిశగా ప్రయాణం ప్రారంభించింది. ఆస్ట్రోనాట్?లకు అవసరమని స్కూబా డైవింగ్?నీ ప్రయత్నించిందంటే అన పట్టుదలేంటో అర్థం చేసుకోవచ్చు. అంతేకాదు, దేశంలోనే అతి చిన్న వయసులో అడ్వాన్స్?డ్? స్కూబా డైవర్?గాను కూడా నిలిచింది. జాహ్నవి ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్? చదివింది. బీటెక్? చేస్తున్నప్పుడే, నాసా పదిరోజుల ప్రోగ్రామ్?కి ఎంపికైంది. ఆ అవకాశాన్ని పొందిన మొదటి భారతీయురాలు జాహ్నవి. మిషన్? డైరెక్టర్?గా మినీ రాకెట్, అండర్ వాటర్ రాకెట్? లాంచ్?లోనూ భాగమైంది. ఆ అనుభవం 2022వ సంవత్సరంలో పోలాండ్?లో లూనార్ మిషన్?లో పాల్గొనే అవకాశాన్ని ఇచ్చింది. 'అక్కడ అచ్చం చంద్రుడిపై ఉండే వాతావరణమే ఉంటుంది. కాకపోతే అది మానవ నిర్మితం. ఆ వాతావరణంలో12 రోజులు గడిపాను. ఆ రోజు నా ఐదేళ్ల నాటి కల నిజమైంది' అంటుంది జాహ్నవి. అతిపిన్న వయస్కురాలైన అనలాగ్ వ్యోమగామిగా గుర్తింపు పొందిన జాహ్నవి, ఐస్?లాండ్?లో జరిపే జియాలజీ శిక్షణకు ఎంపికైన తొలి భారతీయురాలు కూడా మరి. రెండు సూర్యోదయాలు - రెండు సూర్యాస్తమయాలు: 2023లో ఇంటర్నేషనల్ ఇన్?స్టిట్యూట్ ఫర్ ఆస్ట్రోనాటికల్ సైన్స్?లో చేరే అవకాశం వచ్చింది. ఇదివరకే ఒకసారి తిరస్కరణకు గురైంది, జాహ్నవికి అది గొప్ప అవకాశమే. అక్కడు సిమ్యులేషన్స్, ఫ్లైట్ ఎక్సర్?సైజెస్, మిషన్ డ్రిల్స్ వంటి అనేక విషయాల్లో నిపుణుల పర్యవేక్షణలో శిక్షణ తీసుకుంది. ఇటీవలే అంతరిక్షంలోకి అడుగుపెట్టే అవకాశాన్నీ అందుకుంది. అమెరికాకు చెందిన ప్రైవేట్? అంతరిక్ష పరిశోధన సంస్థ 'టైటాన్? స్పేస్ ఇండస్ట్రీస్' చేపట్టిన 'టైటాన్? స్పేస్ మిషన్?'కి వ్యోమగామి క్యాండిడేట్?గా జాహ్నవి ఎంపికైంది. దీనికోసం మూడు సంవత్సరాల పాటు ఆస్ట్రోనాట్ ట్రైనింగ్?లో పాల్గొంటుంది. ఫ్లైట్ సిమ్యులేషన్, స్పేస్‌క్రాఫ్ట్ ప్రొసీజర్లు, సర్వైవల్ ట్రైనింగ్, మెడికల్, సైకలాజికల్ అసెస్‌మెంట్లు ఇందులో భాగంగానే ఉంటాయి. ఇది పూర్తయిన తర్వాత 2029లో 5 గంటల పాటు ఆర్బిటర్ స్పేస్ ఫ్లైట్?లో ప్రయాణించనుంది జాహ్నవి. అమ్మాయిలకు సులువు కాదన్న మాటలు : 'మానవ అంతరిక్ష ప్రయాణంలో ఇది ఒక ముందడుగు. ఈ ప్రయాణంలో రెండు చొప్పున సూర్యోదయాలు, సూర్యాస్తమయాలను గమనించనున్నాం. ఈ అవకాశం అందుకోవడం గొప్పగా భావిస్తున్నా' తన ప్రయాణంలో ఎన్నో గుర్తింపులూ, అవార్డులూ అందుకుంది. అడ్వెంచర్ స్పోర్ట్స్?లో రికార్డులు కూడా సృష్టించింది. అలాగని తన ప్రయాణమేమీ సులభమైనది కాదు. 'అమ్మాయిలకు సులువు కాదన్న' మాటలు, రోజులపాటు శిక్షణలో భాగంగా ప్రపంచానికి, అయినవాళ్లకు దూరంగా ఉండాలి, సరైన ఆహారము కూడా ఉండదు. కానీ ఇవన్నీ కలల సాధనలో మామూలే అనుకుంటూ ముందుకు సాగింది జాహ్నవి. అంతేకాకుండా, 'పట్టుదల ఉండాలే కానీ ఏదీ అసాధ్యం కాదని' యువతలో స్ఫూర్తినీ నింపుతోంది 23 సంవత్సరాల అమ్మాయి. అంగారకుడిపై అడుగుపెట్టాలి, భవిష్యత్ అంతరిక్ష కార్యక్రమాలలో దేశం తరఫున ప్రాతినిధ్యం వహించాలన్నవి తన లక్ష్యాలు.

# మనపై బాధ్యత ఉంచారు, ఒళ్లు దగ్గర పెట్టుకుని పనిచేయాలి

మొదటి పేజి తరువాయి

విజయవంతం చేసిన కార్యకర్తలందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కృష్ణా విశ్వవిద్యాలయం స్నాతకోత్సవానికి హాజరయ్యేందుకు వచ్చిన తాను, ముందుగా కార్యకర్తలతో సమావేశం కావడానికే ప్రాధాన్యత ఇచ్చానని, ఇకపై నాయకులందరూ నియోజకవర్గ పర్యటనల్లో తొలుత కార్యకర్తలతో సమావేశం కావాలని సూచించారు.

### గత కష్టాలను మరువొద్దు, అహంకారం తగదు

ఈ రోజు తాను మచిలీపట్నం వస్తుంటే దారిపొడవునా పోలీసులు పహారా కాస్తున్నారని, గతంలో మనపై అక్రమ కేసులు బనాయించిన వారే ఇప్పుడు సెల్యూట్ కొడుతున్నారంటే అది ప్రజాస్వామ్యం గొప్పతనమని లోకేశ్ అన్నారు. చంద్రబాబు నాయుడిది సాధారణమైన మొండి ధైర్యం కాదని, 1996లో రాజమండ్రి సెంట్రల్ జైలును ఆధునీకరించిన ఆయన్నే, 2014-19 మధ్య ఆయన కట్టించిన బ్లాక్‌లోనే అక్రమంగా నిర్బంధించారని గుర్తుచేశారు. జైలు నుంచి చంద్రబాబు పులిలా బయటకు వచ్చారని వ్యాఖ్యానించారు. అధికారంలో ఉన్నప్పుడు అందరూ గౌరవిస్తారని, అయితే పార్టీ నాయకులు కష్టకాలాన్ని ఎన్నటికీ మర్చిపోకూడదని హితవు పలికారు. పార్టీ కోసం కంటిచూపు కోల్పోయిన చెన్నుపాటి గాంధీ, మంజులారెడ్డి, అంజిరెడ్డి తాత, తోట చంద్రయ్య వంటి వారి త్యాగాలే మనకు ఆదర్శమని పేర్కొన్నారు. "అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలా వ్యవహరించాలి. మన సమస్యల్ని మనమే పరిష్కరించుకుందాం. అంతర్గతంగా పోరాడాలి. జగన్ రెడ్డిపై కంటే మూడు రెట్లు ఎక్కువగా పార్టీలో పోరాడాను. పార్టీ ఒకసారి నిర్ణయం తీసుకున్న తర్వాత అందరూ కట్టుబడి ఉండాలి" అని లోకేశ్ స్పష్టం చేశారు.

### సంక్షేమం, అభివృద్ధి మన అజెండా



దేశంలో ఏ పార్టీకీ సాధ్యంకాని విధంగా 94 శాతం సీట్లను కూటమి కైవసం చేసుకుందని లోకేశ్ తెలిపారు. ప్రజలకు మనం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించాలన్నారు. మెగా డీఎస్సీ ద్వారా 16 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తున్నామని, పెద్దఎత్తున కంపెనీలను రాష్ట్రానికి తీసుకువచ్చి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ ఏడాది నుంచే నిరుద్యోగ భృతిని కూడా ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. మహిళలను గౌరవించాలనేది టీడీపీ నినాదమని, అది మన ఇంట్లోనే మొదలుకావాలని సూచించారు. 50 శాతం పనులు మగవారు, 50 శాతం పనులు ఆడవారు చేయాలనే అంశాన్ని పాఠ్యాంశాల్లో చేర్చామన్నారు. జులై 5న జరిగే మెగా పేరెంట్స్-టీచర్ మీటింగ్‌లో తల్లుల ఆశీర్వాదం తీసుకోవాలని కోరారు. ఏటా మూడు సిలిండర్లను ఉచితంగా అందిస్తున్నామని, ఇప్పటివరకు 2 కోట్ల సిలిండర్లను పంపిణీ చేశామని తెలిపారు. ప్రతి నాలుగు నెలలకు ఒకసారి సబ్సిడీ మొత్తాన్ని మహిళల ఖాతాల్లో జమచేస్తామన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా వృద్ధాప్య పింఛను రూ.4 వేలు, దివ్యాంగుల పింఛను రూ.6 వేలు, పూర్తిగా అంగవైకల్యం ఉన్నవారికి రూ.15 వేల పింఛను అందిస్తున్నామని వివరించారు.

### జూలై 2 నుంచి 'సుపరిపాలనలో-తొలి అడుగు'

కూటమి ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను జులై 2 నుంచి 'సుపరిపాలనలో-తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ తీసుకెళ్లాలని లోకేష్ పిలుపునిచ్చారు. పార్టీ కోసం పనిచేసిన వారికి తగిన గుర్తింపు లభిస్తుందని భరోసా ఇచ్చారు.

### వైసీపీ నేతల తీరు మారలేదు

వైసీపీ నేతలు ఇప్పటికీ అహంకారపూరితంగానే మాట్లాడుతున్నారని, ప్రతిపక్ష నేత జగన్ రెడ్డి ఇప్పటికీ ప్రజలను, కార్యకర్తలను కలవడం లేదని లోకేశ్ విమర్శించారు. "రెడ్ బుక్ పేరు చెబితేనే ఒకరికి గుండెపోటు వచ్చింది, మరొకరికి బాత్‌రూమ్‌లో జారి చేయి విరిగింది. మేం చట్టప్రకారం ముందుకు వెళ్తున్నాం," అని అన్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు అహంకారానికి పోకుండా, సౌమ్యంగా ఉంటూ అందరికీ అందుబాటులో ఉండాలని సూచించారు. "ప్రజలు మనపై బాధ్యత పెట్టారు. ఒళ్లు దగ్గర పెట్టుకుని పనిచేయాలి. కష్టపడి ప్రజల సమస్యలను పరిష్కరించాలి" అని ఉద్బోధించారు.

### డబుల్ ఇంజన్ సర్కార్‌తో ప్రగతి

ఆంధ్రప్రదేశ్‌లో డబుల్ ఇంజన్ సర్కార్ నడుస్తోందని, కేంద్ర ప్రభుత్వ సహకారంతోనే రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తోందని లోకేశ్ తెలిపారు. ఏపీకి అవసరమైన అన్ని సహాయ సహకారాలను ప్రధాని నరేంద్ర మోదీ అందిస్తున్నారన్నారు. ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖపట్నంలో 3 లక్షల మందితో యోగాసనాలు వేయించి గిన్నిస్ బుక్ రికార్డు సృష్టించి, మోదీకి కానుకగా అందించామని గుర్తుచేశారు. కూటమి పార్టీలు కలిసికట్టుగా పనిచేస్తాయని, కూటమిని మరింత బలోపేతం చేద్దామని పిలుపునిచ్చారు. ప్రభుత్వం, పార్టీ అనేవి జోడెద్దుల బండి వంటివని, రెండింటినీ సమన్వయంతో నడిపేందుకు కష్టపడి పనిచేస్తున్నామని అన్నారు. మాటల్లో కాకుండా చేతల్లో కార్యకర్తలను గౌరవిస్తామని స్పష్టం చేశారు.

# ఉద్యోగులకు మంత్రి ఉత్తమ్ గుడ్ న్యూస్..

**బనకచర్ల ప్రాజెక్టు చట్టవిరుద్ధమైనదని, రాష్ట్ర ప్రయోజనాలకు హానికరం అని గోదావరి-బనకచర్ల లింక్ ప్రాజెక్టును ఆపడానికి తెలంగాణ ప్రభుత్వం చట్టపరమైన చర్యలతో ముందుకు సాగుతుందని తెలంగాణ నీటిపారుదల పనుల కోసం ఆర్మీ టన్నెల్ నిపుణులను నియమించనున్నామని చెప్పారు.**



హైదరాబాద్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన గోదావరి-బనకచర్ల లింక్ ప్రాజెక్టును ఆపడానికి తెలంగాణ ప్రభుత్వం చట్టపరమైన చర్యలతో ముందుకు సాగుతుందని రాష్టర్ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఇవాళ జలసౌధలో ఉన్నత నీటిపారుదల అధికారులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. బనకచర్ల ప్రాజెక్టు చట్టవిరుద్ధమైనదని, రాష్ట్ర ప్రయోజనాలకు హానికరం అని అన్నారు. ఈ ప్రాజెక్టును సవాల్ చేయడానికి, తెలంగాణ వాదన బలంగా వినిపించేందుకు చట్టపరమైన రోడ్ మ్యాప్ ను సిద్ధం చేయాలని అధికారులను ఈ సందర్భంగా ఆదేశించారు. తెలంగాణ నీటిపారుదల పనుల కోసం ఆర్మీ టన్నెల్ నిపుణులను నియమించనున్నామని చెప్పారు. ఇటీవల జరిగిన పరిణామాల నేపథ్యంలో ఈ సమీక్షా సమావేశం మరింత ప్రాముఖ్యతను సంతరించుకుంది.

### ఈనెల 30న పీపీటీ:

ఈ ప్రాజెక్ట్ విషయంలో ఈ నెల 18వ తేదీనే అఖిలపక్ష పార్టీ ఎంపీలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వగా మరోసారి పీపీటీ నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఈ మేరకుగోదావరి - బనకచర్ల లింక్ ప్రాజెక్టుపై ఈ నెల 30న మధ్యాహ్నం 3 గంటలకు ప్రజాభవన్ లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ నిర్వహించబోతున్నట్లు మంత్రి ఉత్తమ్ తాజాగా వెల్లడించారు. బనకచర్ల ప్రాజెక్టు విషయంలో తాజా పరిణామాలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర మంత్రులతో సంప్రదింపులు, చేస్తున్న పోరాటం వివరాలను ఈ పీపీటీలో వివరించనున్నారు. ముఖ్యంగా గత బీఆర్ఎస్ పాలనలో ఈ ప్రాజెక్ట్ కు ఎలా అంకురార్పణ జరిగిందో స్పష్టమైన డాక్యుమెంట్ల ఆధారాలు చూపడంతో పాటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న ప్రస్తుత చర్య వెనుక ఉన్న రాజకీయ నేపథ్యాన్ని బహిర్గతం చేసేలా ఈ పీపీటీ ఉండనందని చెప్పారు.

ఉద్యోగుల ప్రమోషన్స్, ట్రాన్స్ ఫర్లపై కీలక వ్యాఖ్యలు:

మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లపై ఎన్డీఎస్ఏ సిఫార్సుల అమల్లో ఆలస్యం తగదని కేంద్ర జలసంఘం మార్గదర్శకాల మేరకు మరమ్మతులు చేయాలని పనుల పురోగతి నివేదికలను వారానికోసారి అందించాలని అధికారులను ఆదేశించారు. సింగూర్ కెనాల్‌తో సహా ఇతర ప్రధాన పనుల స్థితిని కూడా ఈ సందర్భంగా మంత్రి సమీక్షించారు. శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ ప్రాజెక్టుపై ప్రఖ్యాత అంతర్జాతీయ సంస్థలతో సహా అనేక ఏజెన్సీల నుండి ప్రతిపాదనలు కోరినట్లు అధికారులు మంత్రికి తెలియజేశారు. ప్రాజెక్టు పనులు వేగంగా ముందుకు సాగేందుకు అదనపు మానవశక్తి నియమించాలని లైడార్ సర్వే నిర్వహించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఇరిగేషన్ శాఖలో పెండింగ్‌లో ఉన్న పదోన్నతులు, బదిలీలపై తక్షణ చర్య తీసుకోవాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న అన్ని పదోన్నతులు, బదిలీలను ఆలస్యం చేయకుండా పూర్తి చేస్తామని మంత్రి అధికారులకు హామీ ఇచ్చారు.

# నాపై నమోదైన కేసు కొట్టేయండి - హైకోర్టులో జగన్ క్వాష్ పిటిషన్

మొదటి పేజి తరువాయి

సింగయ్య మృతి కేసులో జగన్ -2గా ఉన్నారు. జగన్?తో పాటు మాజీ మంత్రులు, వైఎస్సార్సీపీ నేతలు పేర్ని నాని (ఏ5), విడదల రజిని (ఏ6) లను నిందితులుగా పోలీసులు పేర్కొన్నారు. ఇప్పటికే పేర్ని నాని, విడదల రజనిలు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఈ వ్యాజ్యాలన్నీ కలిపి హైకోర్టు గురువారం విచారణ జరపనుంది వైఎస్ జగన్‌కు నోటీసులు : సింగయ్య మృతి కేసులో మాజీ సీఎం వైఎస్ జగన్‌కు పోలీసులు మంగళవారం నోటీసులు ఇచ్చారు. ఈ కేసులో పోలీసులు జగన్‌ను ఏ2 నిందితుడిగా చేర్చారు. ఈ మేరకు నోటీసులు ఇచ్చేందుకు తాడేపల్లిలోని వైఎస్సార్సీపీ కార్యాలయానికి నల్లపాడు పోలీసులు మంగళవారం వెళ్లారు. కార్యాలయ కార్యదర్శి అప్పిరెడ్డి నోటీసులు అందుకున్నారు. ప్రమాదానికి కారణమైన వాహనాన్ని నల్లపాడు పోలీసులు తమ వెంట తీసుకెళ్లారు. సింగయ్య మృతికి జగన్ వాహనమే కారణం : ఈ కేసులో ఏ1గా కారు డ్రైవర్ రమణారెడ్డి, ఏ2గా జగన్, ఏ3గా కారు యజమానిని పేర్కొంటూ పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రమాదానికి కారణమైన వాహనం ఫార్చ్యూనర్ ఏపీ



40 డీఎస్? 2349గా గుర్తించారు. కారును వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పేరు మీద కొనుగోలు చేసి ప్రతినిధిగా జగన్ ఓఎస్?డీగా పనిచేసిన కృష్ణ మోహన్?రెడ్డి పేరు పెట్టినట్లు పోలీసుల విచారణలో తేలినట్లు తెలుస్తోంది. వీడియో రూపంలో వెలుగులోకి : ఈ నెల 18న వైఎస్ జగన్? మోహన్?రెడ్డి పల్నాడు జిల్లా రెంటపాళ్ల పర్యటనలో గుంటూరులో ర్యాలీ సందర్భంగా జరిగిన రోడ్డు ప్రమాదంలో సింగయ్య మృతికి జగన్ వాహనమే కారణమనే విషయం వీడియో రూపంలో వెలుగులోకి వచ్చింది. ప్రమాదానికి సంబంధించి వైరలైన వీడియోలో జగన్ ప్రయాణిస్తున్న వాహనం కిందే మృతుడు పడినట్లు స్పష్టంగా కనిపిస్తోంది. ఏటుకూరు వద్ద ఆయన కాన్వాయ్ హైవే నుంచి సర్వీసు రోడ్డులోకి మలుపు తిరిగే ప్రదేశంలో వైఎస్సార్సీపీ కార్యకర్తలు జగన్ ప్రయాణిస్తున్న వాహనం ముందుభాగంలో ఎక్కి బీభత్సం సృష్టించారు. పూర్తి ఆధారాలతో నిర్ధారణకు : ఘటన జరిగిన రోజు జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ విలేకరుల సమావేశంలో వైఎస్ జగన్? మోహన్?రెడ్డి ర్యాలీలో ఉన్న వాహనం సింగయ్యను ఢీకొందని చెప్పి దాని నంబర్?ను ప్రస్తావించారు. అప్పటికి పూర్తిస్థాయిలో స్పష్టత లేకపోవడంతో ఎఫ్?ఐఆర్?లో మాత్రం గుర్తుతెలియని వాహనం ఢీకొందని పేర్కొంటూ కేసు నమోదు చేశారు. ఆదివారం వెలుగులోకి వచ్చిన వీడియోలో సింగయ్య జగన్ వాహనం కింద పడిన దృశ్యాలు స్పష్టంగా ఉండటంతో సీసీ కెమెరాలు, వీడియో ఫుటేజీలు, డ్రోన్ వీడియోలను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలించి పూర్తి ఆధారాలతో నిర్ధారణకు వచ్చారు.

# సంపాదకీయం

## జాతిని నడిపిస్తున్న ఆలోచనే మోదీ

ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు పూర్తయిన నేపథ్యంలో ఆయన పాలనను పర్యాలోచన చేస్తే భారత రాజకీయాల్లో మోదీ రంగప్రవేశం తర్వాత కొత్త శకం మొదలైందని అనిపిస్తుంది. పీవీ నరసింహారావు ప్రధానమంత్రి అయిన తర్వాత ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టడంతో ఒక ఆర్థిక వ్యవస్థగా దేశం రూపురేఖలు మారినట్లే, మోదీ ప్రధానమంత్రి అయిన తర్వాత ఒక రాజకీయ, సామాజిక వ్యవస్థగా దేశం తీరుతెన్నులు మారాయన్న అభిప్రాయం కలుగుతుంది. పీవీ ప్రారంభించిన ఆర్థిక సంస్కరణల ప్రభావం ప్రతి రంగంలోనూ ఇప్పుడు కనపడుతోంది. మనుషుల జీవన ప్రమాణాలు మాత్రమే కాదు, మానవ సంబంధాలు కూడా మారిపోయాయి. మార్కెట్ శక్తులు మనిషి ఆలోచనలను పసిగట్టి తమకు అనుకూలంగా మార్చుకునే పరిస్థితి ఏర్పడింది. మధ్యతరగతి ప్రజల ఆకాంక్షలు పెరిగిపోయాయి. నరేంద్ర మోదీ ఈ పరిస్థితుల్లో దేశ రాజకీయాల్లోకి ప్రవేశించారు. మార్పుకు చోదకశక్తిగా తనను తాను ప్రకటించుకున్నారు. మోదీ మార్కెట్‌ను సృష్టించలేదు. మార్కెట్‌కు అనువుగా తనను తాను తీర్చిదిద్దుకున్నారు. దేశంలో పెరుగుతున్న యువ జనాభా, టెక్నాలజీ, ముఖ్యంగా సోషల్ మీడియా విప్లవం, పట్టణీకరణ దేశ రాజకీయ క్రీడ స్వరూప స్వభావాలను మార్చి వేశాయి. ఈ క్రీడలో మోదీ నిష్ణాతుడుగా నిరూపించుకున్నారు. పీవీ ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలను కొనసాగిస్తూనే రాజకీయ, సామాజిక వ్యవస్థలపై పట్టు బిగించడం ప్రారంభించారు. క్రమంగా దేశ రాజకీయాలన్నీ తన చుట్టూ తిరిగేలా చేసుకున్నారు. మోదీ ప్రభావాన్ని ఎలా ఎదుర్కోవాలా అన్న మీమాంసలో ప్రతి రాజకీయ పార్టీ పడే పరిస్థితి ఏర్పడింది. సామాజిక వ్యవస్థలపై, సామూహిక చేతనపై ఒక బలమైన భావజాలం ప్రభావం చూపేందుకు మోదీ కారణమయ్యారు. ఇద్దరు వ్యక్తులు ఈ దేశం గురించి మాట్లాడుకుంటే నరేంద్రమోదీ అన్న వ్యక్తి పేరు దొర్లక తప్పని పరిస్థితిని ఆయన కల్పించారు. మోదీ దుర్మార్గుడని తీర్మానిస్తూ బలంగా ద్వేషించే వారు ఒక వర్గం అయితే, మోదీ అంతటి దేశభక్తుడు, జాతీయవాది మరొకరు లేరని బలంగా ఆరాధించేవారు మరో వర్గంగా చీలిపోయారు. తనను విమర్శించినా విస్మరించలేని పరిస్థితిని మోదీ కల్పించుకున్నారు. 'బలమైన నాయకులు సాధారణంగా జాతీయవాదాన్ని తమ రాజకీయంగా ప్రకటిస్తూ తమ చుట్టూ ఒక వ్యక్తిగతమైన ఆకర్షణను సృష్టించుకుంటారు. ఈ దేశ సమస్యల్ని పరిష్కరించగల సామర్థ్యం తమకే ఉన్నదని, తామేది చేసినా దేశం కోసమే చేశామనే అభిప్రాయాల్ని కల్పించే ప్రయత్నిస్తారు. ప్రజాస్వామ్యం పట్ల అవిశ్వాసం ఉన్నా, తాము ప్రజాస్వామికంగానే వ్యవహరిస్తున్నామని జనం భావించేలా చేస్తారు..' అని ప్రముఖ బ్రిటీష్ జర్నలిస్టు గిడియన్ రాక్ మన్ అన్నారు. నిజానికి ఈ విశ్లేషణ మోదీకి మాత్రమే కాదు, దేశంలో అనేకమంది నేతలకు కూడా వర్తిస్తుంది. అయితే మోదీ ప్రభావం ఇప్పటి వరకూ మన దేశం చూసిన నేతలకంటే విస్తృతమైనదే కాదు, భిన్నమైనది కూడా. తాను అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలైనా తన ఆమోదయోగ్యత, ప్రభావం తగ్గలేదని మోదీ నిరూపించుకున్నారు. అలా తగ్గలేదని నిరూపించుకునేందుకు ఆయన మొత్తం పార్టీ వ్యవస్థనూ, ప్రభుత్వ యంత్రాంగాన్నీ మాత్రమే కాదు, అనేక సంస్థల్నీ, వ్యక్తుల్నీ, మీడియాను ఉపయోగించుకుంటుండవచ్చు. గత ఏడాది సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీకి మెజారిటీ రాకపోయినా ఇవాళ పార్టీ మొత్తం తన చుట్టూ కేంద్రీకృతం కావడమే కాదు. తన మిత్రపక్షాలుగా భావిస్తున్న వారిని కూడా తన చుట్టూ దృష్టి సారించేలా చేసుకోగలిగారు. అంతేకాదు. దేశంలో ప్రతిపక్ష పార్టీలన్నీ ఆత్మరక్షణలో పడిపోయి తనను నిత్యం విమర్శించకుండా ఉండలేని పరిస్థితిని కల్పించుకున్నారు. అయిష్టంగానైనా కొన్ని పార్టీలు భజన చేసే పరిస్థితి కల్పించుకున్నారు. అలా చేసుకోగలగడమే ఆయన బలమైన నాయకత్వ లక్షణానికి నిదర్శనం. బలమైన చర్యలు తీసుకోని వారు బలమైన నాయకులు కాలేరు. ఒక్కోసారి ఆ బలమైన చర్యలు బెడిసికొట్టవచ్చు, కాని ఆ పరిస్థితులను కూడా తనకు అనుకూలంగా తిప్పుకుని వ్యతిరేకతా పవనాలకు ఎదురొడ్డి పైకి లేవగల శక్తి తనకున్నదని మోదీ రుజువు చేసుకున్నారు. గత 11 సంవత్సరాలలో మోదీ ఎంతో ప్రతికూల వాతావరణాన్ని ఎదుర్కొన్నారు. పెద్ద నోట్ల రద్దు వల్ల ఆర్థిక వ్యవస్థ అతలాకుతలమైంది. రెట్టింపు కంటే ఎక్కువ ధరలకు రాఫెల్ యుద్ధ విమానాలను కొనుగోలు చేశారన్న విమర్శల్ని ఎదుర్కొన్నారు. వేలాది రైతులు సాగు చట్టాలకు వ్యతిరేకంగా నెలల తరబడి నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. భూసేకరణ చట్టాలపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. సమాచార హక్కు చట్టాన్నీ నీరుకార్చారన్న విమర్శలూ ఎదుర్కొన్నారు. జీఎస్టీ విధించిన తీరు కూడా వివాదాస్పదమయింది. పెగాసస్ నిఘా సాఫ్ట్‌వేర్ ద్వారా ప్రతిపక్షాల కదలికల్ని పసికట్టారన్న ఆరోపణలూ ఎదురయ్యాయి. భయంకరమైన కరోనా అగ్నిపరీక్షగా మారింది. అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు పడిపోయినా సరే పెట్రోలియం ఉత్పత్తుల ధరలు తగ్గకపోవడం, రూపాయి విలువ దారుణంగా పడిపోవడం, ద్రవ్యోల్బణం తీవ్రస్థాయికి చేరుకోవడం, పార్లమెంట్‌లో కీలక బిల్లులను చర్చలు లేకుండా ఆమోదించడం, పార్లమెంట్ నూతన భవన ప్రారంభాన్ని, అయోధ్యలో శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ఠను తానే నిర్వహించడం కూడా చరిత్ర పుటల్లో నమోదయ్యాయి. ఇక వ్యవస్థలపై పట్టు సాధించేందుకు చేసిన ప్రయత్నాలూ, ప్రతిపక్ష నేతలకు వ్యతిరేకంగా ఈడీ, సీబీఐ వంటి సంస్థల్ని ప్రయోగించడం కూడా జనం చర్చల్లో రాకమానలేదు. ఎన్నికల బాండ్ల పేరుతో అధికార పార్టీ పారదర్శకత లేకుండా భారీ ఎత్తున నిధులు సేకరించడాన్ని సుప్రీంకోర్టే తప్పు పట్టింది. చివరకు పాకిస్థాన్‌పై యుద్ధం ప్రారంభించి నాలుగు రోజుల్లో కాల్పుల విరమణ ప్రకటించడం మోదీ

## ట్రంప్ 'ఫెడరల్' పరీక్ష!



వలసలను అరికట్టి తీరతానని వాగ్దానం చేసి గద్దెనెక్కిన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అందుకోసం ఎంతకైనా తెగించేందుకు సిద్ధపడుతున్నారు. క్యాలిఫోర్నియా రాష్ట్రంలోని లాస్‌ఏంజెలెస్ నగరంలోని ఒక ప్రాంతంలో అక్రమ వలసదారుల ఏరివేతకు వచ్చిన ప్రతిఘటన సాకుతో ఆరున్నర దశాబ్దాల తర్వాత ఆ రాష్ట్రం అనుమతి లేకుండా ఆదివారం కేంద్ర బలగాలను పంపారు. డెమాక్రటిక్ ఏలుబడిలోని ఆ రాష్ట్రానికి అలా సవాలు విసిరారు. దీన్ని తీవ్రంగా తప్పుబట్టిన గవ ర్నర్ గావిన్ న్యూసమ్‌ను అరెస్టు చేయిస్తానని, ఆ రాష్ట్రానికి నిధులు నిలిపేస్తానని హెచ్చరించారు. అందుకు ప్రతిగా క్యాలిఫోర్నియా నుంచి పన్నుల రూపంలో ఫెడరల్ ప్రభుత్వానికి వెళ్లే 8,000 కోట్ల డాలర్ల నిధుల్ని ఆపేస్తామని న్యూసమ్ జవాబిచ్చారు. అంతేకాదు... చట్టవిరుద్ధంగా ఫెడరల్ బలగాలను పంపిన ట్రంప్ తీరుపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తానని చెప్పారు. మొత్తానికి అమల్లో ఉన్న వలస విధానంపై కొన్నేళ్లుగా అంతర్గతంగా రాజుకుంటున్న అసంతృప్తి క్యాలిఫోర్నియాలో భళ్లున బద్దలైంది. నాలుగు లక్షల కోట్ల డాలర్ల జీడీపీతో సొంతంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లోనే నాలుగో స్థానాన్ని ఆక్రమించగలిగిన క్యాలిఫోర్నియాలో అపరిమితమైన సంపద ఉన్నట్టే దాన్ని ఆశ్రయించి వలసలూ అధికంగా ఉన్నాయి. ముఖ్యంగా మెక్సికో నుంచి ఏటా వచ్చే వేలాదిమంది అక్కడ చిన్నాచితకా పనులు చేసుకుంటూ పొట్టపోసుకుంటారు. స్థానికంగా ఉండే శ్వేత జాతి అమెరికన్లకు ఈ వలసలపై ఆగ్రహావేశాలున్నాయి. దీన్ని సకాలంలో సరిచేయటంలో డెమాక్రాట్లు విఫలమైన కారణంగానే ట్రంప్ వంటి దూకుడైన నేత అమెరికా రాజకీయాల్లో ఆవిర్భవించారు. వర్తమాన స్థితిని ఇలాగే కొనసాగనీయదల్చుకుంటే ట్రంప్ ప్రత్యేకతేముంది? దీన్ని సాకుగా తీసుకుని మరింత ముందుకు చొచ్చుకుపోయేందుకు ఆయన రెడీ అయ్యారు. అలబామాలో పౌర హక్కుల యాత్రకు అక్కడి ప్రభుత్వం ఆటంకం కలిగించవచ్చునన్న సంశయంతో ఆరున్నర దశాబ్దాల క్రితం అప్పటి అధ్యక్షుడు లిండన్ జాన్సన్ గవర్నర్ అనుమతి లేకుండా ఫెడరల్ బలగాలను పంపారు. ఇంకా వెనక్కివెళ్తే 1860ల్లో అప్పటి అధ్యక్షుడు అబ్రహాం లింకన్ ఈ మాదిరే బలగాలను తరలించిన ఉదంతం ఉంది. ఎన్నడో 1807లో అమెరికాలో తిరుగుబాటు చట్టాన్ని రూపొందించారు. ఏ రాష్ట్రమైనా ఫెడరల్ ప్రభుత్వంపై తిరగబడి ఆత్యయిక స్థితి ఏర్పడితే మెరైన్‌లను రంగంలోకి దించి వాటిని అణిచేయటం దీని ఉద్దేశం. అప్పట్లో అంతర్యుద్ధాలూ, కొన్ని రాష్ట్రాలు జట్టుకట్టి ఫెడరల్ సర్కారుపై తిరుగుబాటుకు సిద్ధపడటం వగైరా పరిస్థితులను ఎదుర్కొనటానికి ఈ చట్టం తీసుకొచ్చారు. అయితే ఈ అరవయ్యేళ్లలోనూ ఫెడరల్ బలగాలను పంపాల్సిన సందర్భాలు రాలేదని కాదు. 1992లో రోడ్నీ కింగ్ అనే నల్లజాతీయుణ్ణి అత్యంత దారుణంగా హింసించిన కేసులో పోలీసులు నిర్దోషులని తీర్పు వెలువడినప్పుడు ఇదే లాస్ ఏంజెలెస్ దాదాపు వారంరోజుల పాటు అట్టుడికిపోయింది. 50 మంది మరణించటంతో పాటు వందలాది భవంతులు ధ్వంస మయ్యాయి. వేలాది కార్లకు నిప్పుపెట్టారు. ఇప్పుడలా కాదు. నగరంలోని ఒక బ్లాక్‌లో దాదాపు 200 మంది మెక్సికన్ కార్మికులు ఆదివారం ఆందోళనకు దిగారు. కార్లు తగలబెట్టడం, లూటీలు, ఫెడరల్ భవంతులపై రాళ్లు రువ్వటం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. క్యాలిఫోర్నియా పోలీ సులే చాలావరకూ అదుపులోకి తెచ్చారు. ఆ ఆందోళన పెద్దగా విస్తరించింది కూడా లేదు. కానీ ట్రంప్ దీన్ని వదలదల్చుకోలేదు. 2020లో తన తొలి ఏలుబడి కాలంలో నల్లజాతీయుడు జార్జి ఫ్లాయిడ్‌ను శ్వేతజాతి పోలీసులు ఊపిరాడకుండా చేసి హతమార్చిన ఉదంతం సమయంలో తీవ్ర హింస చెలరేగినా ట్రంప్ ముందుకు కదల్లేకపోయారు. ఆనాటి రక్షణమంత్రి మార్క్ ఏస్పర్, సైనిక బలగాల చీఫ్, అటార్నీ జనరల్ ఫెడరల్ బలగాలను పంపటం ప్రమాదకరమని వారించారు. అందుకే ఈసారి అలాంటివారిని దూరంకొట్టి నిర్విచక్షణగా తనకు మద్దతునిచ్చేవారిని చేరదీశారు. ఇప్పుడు క్యాలిఫోర్నియాకు కేంద్ర బలగాలను పంపాలని నిర్ణయించగానే రక్షణమంత్రి హెగ్సెత్, అటార్నీ జనరల్ బోండీ మద్దతుగా నిలిచారు. ట్రంప్ పని సులభమైంది. రెండోసారి అధికారంలోకొచ్చాక చిన్న పామునైనా పెద్ద కర్రతో కొట్టాలన్న విధానాన్ని ట్రంప్ పాటిస్తున్నారు. గాజాలో ఇజ్రాయెల్ నరమేధాన్ని నిరసిస్తూ విశ్వవిద్యాలయాల్లో చెలరేగిన ఉద్యమం విషయంలో ఆయన ఏం చేశారో ప్రపంచమంతా చూసింది. అందులో పాల్గొన్నవారిని దేశద్రోహులుగా పరిగణించి, సంకెళ్లువేసి జైళ్లకు తరలించటం, దేశం నుంచి గెంటేయటం రివాజుగా మారింది. ప్రస్తుత క్యాలిఫోర్నియా అల్లర్లపైనా ఆయన ఆ వైఖరే తీసుకున్నారు. అసలు తిరుగు బాటు చట్టం అమలును ప్రకటించకుండానే, గవర్నర్‌కు వర్తమానం పంపకుండానే 2,000 మంది బలగాలను అక్కడికి తరలించటం అమల్లోవున్న సంప్రదాయాలను ధిక్కరించటమే! ఏ పార్టీకి చెందిన దేశాధ్యక్షులైనా గతంలో ఇలాంటి దుస్సాహసానికి దిగలేదు. కానీ ఉన్న అధికారాలను మాత్రమే కాదు... ఎక్కడాలేని, ఏనాడూ ఎవరూ వినియోగించని అధికారాలను సైతం దబాయించి అమలు చేయించే నైజం ట్రంప్‌ది. లాస్ ఏంజెలెస్ అల్లర్ల వంటివి ట్రంప్‌కు చేజేతులా ఆ అవకాశాన్నిస్తున్నాయి. అక్కడ చెలరేగిన హింస, అందులో మెక్సికన్ జాతీయ జెండాల ప్రదర్శన స్థానికుల్లో ఆగ్రహావేశాలను రగిలించాయి. విద్వేషాన్ని పెంచాయి. హింసతో దేన్నయినా సాధించు కోవచ్చన్న మనస్తత్వం వికటిస్తుందని ఉద్యమకారులు తెలుసుకోవటం అవసరం. పరిస్థితిని అదుపు చేయటానికి క్యాలిఫోర్నియా ప్రభుత్వానికి సహకరించటమే వారికి శ్రేయస్కరం.

## ఆ రాష్ట్రం మరోసారి భగ్గుమంది.



తుపాను ముందర ప్రశాంతత అంటే ఇదేనేమో! కొద్దివారాలుగా మణిపుర్ కొంత ప్రశాంతంగా ఉందని భ్రమిస్తున్నంత సేపు పట్టలేదు... ఆ రాష్ట్రం మరోసారి భగ్గుమంది. గత రెండేళ్ళుగా జాతి ఘర్షణల మధ్య చిక్కుకొని విలవిలలాడుతున్న ఈశాన్య రాష్ట్రం మళ్ళీ పతాక శీర్షికలకు ఎక్కింది. 2023 అల్లర్ల వేళ అనేక నేరాలకు పాల్పడినట్టు ఆరోపణలను ఎదుర్కొంటున్న మైతేయ్‌ల ర్యాడికల్ సంస్థ 'అరంబై తెంగోల్' (ఏటీ) నేత కనాన్ సింగ్‌ను సీబీఐ అరెస్ట్ చేయడంతో ఆదివారం ఉద్రిక్తత పెచ్చరిల్లింది. భగ్గుమన్న నిరసనల మధ్య రాష్ట్రంలో పలుచోట్ల కర్ఫ్యూ, అయిదు రోజుల పాటు ఇంటర్నెట్‌పై నిషేధం విధించాల్సి వచ్చింది. వివిధ పార్టీల ఎమ్మెల్యేలు 23 మంది ఆదివారం వెళ్ళి, గవర్నర్‌ను కలసి పరిస్థితిని వివరించి, సామరస్యపూర్వక పరిష్కారానికై అర్థించారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. వెరసి, కేంద్రం సుదీర్ఘ జాప్యం తర్వాత ఫిబ్రవరిలో ఎట్టకేలకు అసమర్థ బీరేన్ సింగ్ సర్కార్‌ను తప్పించి రాష్ట్రపతి పాలన విధించిందన్న మాటే గానీ, మణిపుర్‌ను యథాపూర్వ స్థితికి తీసుకురాలేకపోయింది. తాజా పరిణామాలే అందుకు నిలువెత్తు నిదర్శనం. మైతేయ్‌లకు ఎస్టీ హోదాను ఇవ్వడాన్ని కుకీ వర్గ ప్రజానీకం తీవ్రంగా వ్యతిరేకించడం రెండేళ్ళ క్రితం జాతుల మధ్య తీవ్ర ఘర్షణకు దారి తీసింది. ఆర్థిక ప్రయోజనాలు, భూయాజమాన్యంపై అసలే దీర్ఘకాలంగా రెండు వర్గాల మధ్య నెలకొన్న అసంతృప్తి ఆ తాజా పరిణామంతో మరింత చిచ్చు రేపింది. అలా 2023 మే 3 నుంచి రాష్ట్రం అక్షరాలా తగలబడుతూనే ఉంది. ఈ ఘర్షణల వల్ల 270 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా, వేల సంఖ్యలో ప్రజలు నిరాశ్రయులయ్యారు. బీరేన్ సింగ్ సారథ్యంలోని అప్పటి బీజేపీ ప్రభుత్వం తమ రాజకీయ ప్రయోజనాల రీత్యా ఒక వర్గానికి కొమ్ము కాస్తూ, పక్షపాతధోరణితో వ్యవహరించినట్టు ఆది నుంచీ ఆరోపణలున్నాయి. చివరకు భద్రతా దళాలు సైతం మానవ హక్కుల ఉల్లంఘనలకు పాల్పడినట్టు వార్తలొచ్చినసంగతి మర్చిపోలేం. ప్రజలు, ప్రతిపక్షాల నుంచి ఎన్ని విమర్శలు వచ్చినా, బీరేన్‌ను మార్చడానికి ఇష్టపడని బీజేపీ అధిష్ఠానం తీరా గత ఫిబ్రవరిలో ఆయనను పక్కకు తప్పించినా పుణ్యకాలం గడిచిపోయింది. 2022 ఫిబ్రవరి నాటి ఎన్నికల్లో బీజేపీ మెజారిటీ మద్దతు కూడగట్టుకొని అధికారం చేపట్టినా, పట్టుమని పదిహేను నెలలకే రాష్ట్రంలో ఘర్షణ వాతావరణం నెలకొంది. మొత్తం 60 మంది సభ్యు లున్న మణిపుర్ అసెంబ్లీలో నిజానికి బీజేపీకి 37 మంది ఎమ్మెల్యేలున్నారు. రాష్ట్రం అతలాకుతల మవుతున్న వేళ... బీరేన్ స్థానంలో అన్ని వర్గాలకూ అనుకూలుడైన కొత్త వ్యక్తిని సీఎం కుర్చీలో కూర్చోబెట్టి, రాష్ట్రపతి పాలనను నివారించి ఉండవచ్చు. కానీ, సీఎం అభ్యర్థిపై సొంత పార్టీలోనే ఏకాభిప్రాయం కుదరలేదు. పైగా, కుకీ%-%జో వర్గానికి చెందిన పార్టీ ఎమ్మెల్యేలు ఏడుగురు ఘర్షణలు మొదలైన నాటి నుంచి సభకు దూరంగా ఉండడం ఆ పార్టీకి తలనొప్పిగా తయారైంది. చివరకు, ఘర్షణలు మొదలైన 21 నెలల తర్వాత రాష్ట్రపతి పాలనే శరణ్యమైంది. కానీ, అప్పటికే చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్టయింది. ఈశాన్య భారత అభివృద్ధికి తామే బాటలు వేస్తున్నామంటున్న పాలక పార్టీ మణిపుర్ వ్యవహారాన్ని సరైన రీతిలో చక్కదిద్దలేకపోయిందన్న శాశ్వత అప్రతిష్ఠను మూటగట్టుకోవాల్సి వచ్చింది. రాష్ట్రపతి పాలన విధించినా, పర్వత ప్రాంత రాష్ట్రంలో పరిస్థితి నేటికీ నివురు గప్పిన నిప్పులానే ఉందని శని, ఆదివారం నాటి ఘటనలు మరోమారు ఋజువు చేశాయి. అక్కడి ఉద్రిక్తతను ప్రపంచానికి నివేదిస్తున్న విలేఖరులు సైతం శనివారం భద్రతా బలగాల దాడికి గురయ్యారు. పాత్రికేయులపై రాష్ట్రంలో పదే పదే జరుగుతున్న దాడులకు నిరసనగా చివరకు సోమవారం మణిపుర్‌లోని ప్రధాన పత్రికలన్నీ తమ పేపర్‌లో సంపాదకీయ స్థానాన్ని ఖాళీగా వదిలేశాయి. పత్రికలన్నీ సమష్టిగా నిలిచి ఇలా అరుదైన రీతిలో తమ నిరసన తెలియ జేయడం ఓ బలమైన సందేశం. మణిపుర్‌లో ఇప్పటికీ మామూలు పరిస్థితులు లేవనడానికి ప్రతీక. అసలు రెండేళ్ళ క్రితం ఘర్షణలు చెలరేగగానే ఆ ఏడాది జూన్ 4న కేంద్రం ముగ్గురు సభ్యుల విచారణ సంఘం వేసింది. పదే పదే పొడిగింపుల ప్రహసనంతో సదరు సంఘం కాలపరిమితి ఈ ఏడాది నవంబర్ దాకా దేకింది. అప్పటికైనా ఆ సంఘం కొత్తగా తేల్చేదేమిటో, దాని నివేదికతో ఒరిగేదేమిటో చెప్పలేం. రాష్ట్రంలో రాజ్యాంగ వ్యవస్థ కుప్పకూలిందని 2023 ఆగస్టులో సుప్రీమ్ కోర్ట్ వ్యాఖ్యానించినా మన ఏలికలకు చీమ కుట్టినట్టయినా లేదు. నష్టనివారణలో చిత్తశుద్ధి కరవైంది. రాష్ట్రపతి పాలనతో పరిస్థితి మెరుగువతుందనుకుంటే అడియాసైంది. గవర్నర్ సైతం ఇంఫాల్ విమానాశ్రయం నుంచి ఇంటికి హెలికాప్టర్‌లో వెళ్ళాల్సిరావడం దిగ్భ్రాంతికరం. సాక్షాత్తూ బీజేపీ ఎంపీ ఒకరు 2020లో స్థాపించిన 'ఏటీ' సాయుధ పౌరసైన్యంగా మారి హింసకు పాల్పడి, ఆయు ధాలను కొల్లగొట్టినట్టు కథనం. ఎవరెన్నిమార్లు అభ్యర్థించినా, ఇప్పటికీ ఆయుధాలను అప్పగించ లేదు. రేపు అవి మరే నేరగాళ్ళ చేతిలో పడి, ఎక్కడకు దారి తీస్తాయో ఊహించలేం. గతంలో పలు తీవ్రవాద వర్గాలు నిషేధానికి గురైనా, ఇప్పటికీ ఏటీని ఎందుకు నిషేధించలేదంటే జవాబూ లేదు. ఇంత జరుగుతున్నా ప్రధాని పెదవి విప్పకపోవడం, ప్రపంచమంతా తిరుగుతున్నా ఈశాన్యంలో పర్యటించి భరోసా ఇవ్వకపోవడం సమర్థించలేం. ఇప్పటికైనా తీవ్రతను గుర్తించి, విభిన్న వర్గాల మధ్య సామరస్యానికి కృషి చేయాలి. హింస కన్నా అభివృద్ధి ముఖ్యమని నచ్చజెప్పాలి. వేలాది సగటు మణిపురీలు అనేక నెలలుగా శరణార్థి శిబిరాల్లో తలదాచుకోవాల్సి రావడం అన్ని పార్టీల సమష్టివైఫల్యం. ఇది ఇలాగే కొనసాగితే మానవత్వానికే మాయనిమచ్చ. దేశసమగ్రతకే ప్రమాదం.

## కేజీ చదువులు.. పీజీ ఫీజులు...!

ఖమ్మం నగరంలో ఈ మధ్యకాలంలో ఇంటర్నేషనల్ స్కూల్ పేరిట ప్రారంభమైన ఓ విద్యా సంస్థ నర్సరీకే లక్షల రూపాయలకు పైగా వసూలు చేస్తుందంటే ఆశ్చర్యంగా అనిపిస్తుంది. ఆర్థికంగా ఉన్నత స్థితిలో ఉన్న కుటుంబాలే లక్ష్యంగా ఏర్పడ్డ ఈ విద్యాసంస్థ కిండర్ గార్టెన్ చదువులకు పీజీ లెవల్లో ఫీజులు వసూలు చేయడం విస్మయం గొలుపుతుంది. యాజమాన్యాలు క్లాసులు చెప్పడానికి విద్యా సంస్థలను నెలకొల్పుతున్నాయా? లేదా కాసుల కోసం విద్యావ్యవస్థను వ్యాపారంగా మారుస్తు న్నాయా? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

స్వర్ణాంధ్ర సాధనే లక్ష్యంగా...

మహానగరాలతో పాటు జిల్లా కేంద్రాల్లో కూడా విద్య వ్యాపారంగా మారడంతో గల్లీకో స్కూల్ వెలుస్తోంది. వీటి అనుమతులు విషయం ఎలా ఉన్నా.. 90 శాతం స్కూళ్లు అసలు పేరుతో పాటు తోక పేర్లు తగిలించుకుని నడుస్తున్నవే.

ఆ స్థాయి విద్య దొరుకుతుందా?

కులగణన ఆలస్యం ఇందుకేనా?

ఒకప్పుడు ఇంటర్నేషనల్ స్కూళ్లు కేవలం మహానగరాలకే పరిమితమైతే.. ప్రస్తుతం అన్ని జిల్లా కేంద్రాల్లో ఇంటర్నేషనల్ స్కూళ్లతో పాటు రకరకాల పేర్లు తగిలించుకుని వేల నుంచి లక్షలాది రూపాయలు గుంజుతున్నాయన్నది నిర్వివాదాంశం. వీటికి తోడు తమ పిల్లలకు మంచి భవిష్యత్ ఇవ్వాలనుకునే పేద, మధ్య తరగతి కుటుంబాల తల్లిదండ్రులు ఈ స్కూళ్లలో తమ పిల్లలను చేర్పించగలరా? ఇంతకీ ఈ స్కూళ్లలో ఇంటర్నేషనల్ స్థాయి విద్య దొరుకుతుందా? ఆ స్టేచర్ ఉన్న ఉపాధ్యాయ బృందం ఉంటుందా? అంటే కష్టమే.. యాజమాన్యాలు ఏర్పాటు చేసిందే ఫైనల్. ప్రత్యేకంగా ఇంటర్నేషనల్ స్థాయి సిబ్బంది పర్యవేక్షణ ఏమీ ఉండదు. నగరాలు, జిల్లా కేంద్రాలలో ఇంటర్నేషనల్ పేరిట నడుస్తున్న అనేక స్కూళ్లలో కనీస సదుపాయాలు కూడా లేకుండానే నిర్వహిస్తున్నారు.

నేలకొరిగిన వైద్య శిఖరం

అడ్మిషన్లు లేవంటూనే..

సహజంగా విద్యా సంవత్సరం జూన్ రెండో వారంలో ప్రారంభమవుతుంది. అడ్మిషన్లు కూడా ఒక నెల ముందుగానో, లేదా ఎండాకాలం సెలవుల అనంతరమూ ఉంటాయి. కానీ రాష్ట్రంలో పేరుమోసిన అనేక విద్యాసంస్థలలో ఆరు నెలలు ముందుగానే




అడ్మిషన్లు పూర్తయ్యాయని అక్కడి స్టాఫ్ చెప్పడం విడ్డూరంగా ఉంటుంది. అడ్మిషన్ల కోసం వచ్చే పేరెంట్స్‌ను మానసిక సంఘర్షణకు గురయ్యేలా చేసి ఒక్క క్షణం సమయం కూడా ఇవ్వకుండా ఇప్పటికిప్పుడు అడ్మిషన్ కావాలంటే ఏదో ఒక కోటా కింద ఒకటో, రెండో సీట్లు ఉన్నాయని, వెంటనే అడిగినంత డబ్బు చెల్లిస్తే అవకాశాన్ని పరిశీలిస్తామని చెప్పి పక్కా వ్యాపారంగా మార్చేస్తున్నాయి. ఇంటర్నేషనల్, డిజీ, హైటెక్, ఒలింపియాడ్, ప్లే, స్మార్ట్, టెక్నో లాంటి పేర్లలో విద్యా వ్యాపారం చేస్తున్న స్కూళ్లు ప్రతీ ఏటా దూసుకుపోతుంటే దశాబ్దాలుగా కొనసాగుతున్న చిన్న స్కూళ్ల పరిస్థితి మాత్రం దారుణంగా తయారైంది. 2014 - 2015లో తెలంగాణలో సుమారు 15,069 ప్రైవేట్ పాఠశాలలుంటే 2023-24 నాటికి వాటి సంఖ్య 12, 126కు పడిపోయింది. అంటే దాదాపు 2,943 స్కూళ్లు పోటీ ప్రపంచంలో తట్టుకోలేక, హైఫై సౌకర్యాలు ఏర్పాటు చేయలేక మూతపడిపోయాయి.

చదువు అవసరమే.. కానీ అది పిల్లలకు అర్థం అవుతుందా?

ఒక్క విద్యార్థిని పాఠశాలనే మార్చేసింది..

ఖమ్మం జిల్లా వైరా మండలం నారపనేనిపల్లిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో గత సంవత్సరం కీర్తన అనే నాలుగో తరగతి చదువుతున్న ఒక్క విద్యార్థిని మాత్రమే ఉండేది. ఆ విద్యార్థిని కోసం విధుల్లో ఒక టీచర్, ఇద్దరు సిబ్బంది పనిచేసేవారు. ఏడాదికి ఒక్క విద్యార్థి కోసం ప్రభుత్వం 12.84 లక్షల రూపాయలు ఖర్చుచేసేది. ఈ విషయం వెలుగులోకి రావడంతో అక్కడి కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ ప్రత్యేకంగా దృష్టి సారించి ఈ విద్యా సంవత్సరం దాదాపు 6 లక్షలతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టారు. ప్రహరీ, సోలార్ ఫెన్సింగ్, గోడలపై ఆర్ట్స్, 'వీ కెన్ లెర్న్ ఇంగ్లీష్' ల్యాబ్, సెవెన్ సీటర్ ఆటో ఏర్పాటు చేయడంతో ప్రస్తుతం విద్యార్థుల సంఖ్య 11 కు చేరింది. తల్లిదండ్రులలో మార్పు రావాలన్న ఆకాంక్షకు 'ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకుంటా' అనే కీర్తన పట్టుదల తోడవడం, ప్రస్తుతం ఆ విద్యార్థిని కారణంగానే అక్కడ పాఠశాల మెరుగులు దిద్దుకుని కొందరు విద్యార్థులు బడి బాట పట్టడం హర్షించదగ్గ విషయం.

ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం పెంచాలి..

ప్రైవేట్ పాఠశాలల దోపిడీని అడ్డుకుని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలంటే విద్యావ్యవస్థలో సమూల ప్రక్షాళన చేయాలి. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు పోటీ వ్యవస్థను తట్టుకునే విధంగా హై క్వాలిటీ ఎడ్యుకేషన్ సిస్టమ్‌ను రూపొందించాలి. మరుగుదొడ్లు, విద్యుత్, తాగునీరు, ఇంటర్నెట్, లైబ్రరీ, ల్యాబ్స్, మెరుగైన ఫ్యాకల్టీతో పాటు స్మార్ట్ స్కూల్‌గా మార్చి డిజిటల్ తరగతులు ఏర్పాటు చేయాలి. ఉపాధ్యాయ పోస్టులను మెరిట్ ప్రాతిపదికన నింపాలి. ఆధునిక మెథడాలజీతో ఎప్పటికప్పుడు టీచర్లకు ట్రైనింగ్ ఏర్పాటు చేయాలి. బయోమెట్రిక్ అటెండెన్స్ కంపల్సరీ చేయాలి. ట్యాబ్‌లు, ఆన్‌లైన్ కంటెంట్, ఏఐ ట్యూటర్స్ ఏర్పాటు చేయాలి.

ప్రైవేటు బడులపై నియంత్రణ ఆవశ్యం

ఇక ప్రైవేటు పాఠశాలల్లో.. ఫీ రెగ్యులేషన్ పారదర్శకంగా ఉండేటట్లు ప్రభుత్వం, అధికారులు చూసుకోవాలి. రాష్ట్ర వ్యాప్తంగా ఫీ రెగ్యులేటరీ కమిటీని ఏర్పాటు చేయాలి. వివిధ రూపాల్లో వసూలు చేసే ఫీజులను నియంత్రించాలి. ప్రతీ ఏటా 5 నుంచి 10 శాతం వరకే ఫీజులు పెంచుకునే అవకాశం కల్పించాలి.

## ఎన్డీఏ కూటమి అధికారంలోకి రాగానే సంక్షేమం, అభివృద్ధి రెండిటికీ ప్రాముఖ్యత.



కర్నూలు :: 2025 ఏపీలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి రాగానే సంక్షేమం, అభివృద్ధి రెండిటికీ ప్రాముఖ్యత ఇచ్చారని టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి జి ఎం డి షేక్ బాబా ఫక్రుద్దీన్ అలియాస్ గడ్డా ఫక్రుద్దీన్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ ఇచ్చిన మాట ప్రకారం ప్రజలకు ఇస్తున్నారు పత్రిక సమావేశంలో మాట్లాడుతున్న గడ్డా ఫక్రుద్దీన్ టిడిపి రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి అన్నారు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రి నారా లోకేష్ పెన్షన్ రూ.4 వేలు చేసాం. దివ్యాంగుల పెన్షన్ రెట్టింపు చేసారన్నారు.లి 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చారాని అన్నారు.ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసామన్నారు.203 అన్న క్యాంటీన్ల ద్వారా రూ.5కే భోజనం పెడుతున్నారని విశాఖ ఉక్కు పరిశ్రమకు కేంద్రం రూ.11,400 కోట్లు సాయం చేసిందనీ అన్నారు.అమరావతిని మళ్లీ పట్టాలెక్కించరని. పూర్తి చేస్తారని అన్నారు. పోలవరం ప్రాజెక్టుకు రూ.12,500 కోట్లు కేటాయించారన్నారు.లి విశాఖ రైల్వే జోన్ పనులు జరుగుతున్నాయనీలి తల్లికి వందనం హమీని పూర్తిగా నిలబెట్టుకున్నారని చేసారు.లి దీపం పథకం కింద ఉచిత సిలిండర్లు ఇస్తున్నారని అన్నారు.మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో సాయం రెట్టింపు చేసి, రూ.20 వేలు ఇచ్చారని,90% సబ్సిడీపై డ్రిప్ ఇరిగేషన్ ఇచ్చాం అతి త్వరలోనే రైతు రుణమాఫీ కూడా కార్యక్రమం అయితుంది 15 ఆగస్టు కి మహిళలకి ఉచిత బస్సు ప్రయాణం అమల్లోకి తెచ్చుతున్నారు.లిమరెన్నో... సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు.

## అనాధ పిల్లలకు ఆధార్ గుర్తింపు కొరకు అందరూ సహకరించాలి

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సాధి కమిటీ సభ్యులు లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్.**



కర్నూలు :జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి పి .లీల వెంకట శేషాద్రి ఆదేశాల మేరకు జాతీయ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల సూచనలతో ఆధార్ లేని అనాధలకు ఆధార్ ఐడెంటిటీని ఇప్పించి ప్రభుత్వ పథకాల లబ్ధి పొందేందుకు సహాయపడడానికి స్పెషల్ ఆధార్ డ్రైవ్ ను నిర్వహిస్తున్నది .అందులో భాగంగా సాధీ కమిటీ సభ్యులు లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బంగారుపేట, భాగ్యనగర్ తదితర ప్రాంతాలలో సచివాలయ పరిధిలో నిర్వహించిన ఆధార్ స్పెషల్ డ్రైవ్ లో 20 మంది ఆధార్ లేని వారిని గుర్తించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఆనందమ్మ, మీనాక్షి, బంగారుపేట సచివాలయ వెల్ఫేర్ సెక్రెటరీ మోనాలి తదితరులు పాల్గొన్నారు.

## సి పి ఆర్ ,, ప్రథమచికిత్స పై జిల్లా పోలీసులకు శిక్షణ




కర్నూలు క్రైమ్ : సిపిఆర్, ప్రథమ చికిత్స పై జిల్లా పోలీసులకు శిక్షణ , అవగాహన కార్యక్రమాన్ని జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ప్రారంభించారు. అత్యవసర పరిస్థితుల్లో ముందుండే జిల్లా పోలీసు సిబ్బందికి సి పి ఆర్ , ప్రథమచికిత్స పై అవగాహన కల్పించారు. ఏమి చేయాలి, ఏమి చేయకూడదో తెలియజేశారు. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... గుండెపోటు వచ్చినప్పుడు, స్పృహ తప్పి కోల్పోయినప్పుడు , హాస్పిటల్ కు తీసుకువెళ్ళే 1 గంట లోపు చేసే సీపీఆర్ విధానంపై జిల్లా పోలీసు లకు శిక్షణ , అవగాహన కల్పించడంతో పాటు పోలీసులచే ప్రాక్టీస్ చేయిస్తున్నామన్నారు. మెడికవర్ హాస్పిటల్ డాక్టర్ సునీల్ యాదవ్ మాట్లాడుతూ... ప్రతి ఇంట్లో సిపిఆర్ పై అవగాహన ఉండడం ముఖ్యమన్నారు. ఎ సమయంలో నైనా ఉపయోగపడవచ్చున్నారు. ప్రతి కుటుంబ సభ్యులకు తెలియజేయాలన్నారు. పోలీసులకు సీపీఆర్ (కార్డియో పల్మనరీ రిససిటేషన్) మరియు ప్రథమ చికిత్స పై అవగాహన కల్పించడం ముఖ్యమన్నారు. ఎందుకంటే వారు అత్యవసర పరిస్థితుల్లో బాధితులకు సహాయం చేయడంలో మొదటి ప్రతిస్పందనదారులుగా ఉంటారన్నారు. సీపీఆర్ మరియు ప్రథమ చికిత్స నైపుణ్యాలు కలిగి ఉండటం వలన, ప్రమాదాలు జరిగినప్పుడు లేదా గుండెపోటు వచ్చినప్పుడు వ్యక్తుల ప్రాణాలను కాపాడవచ్చన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో బాగా ప్రతిభ కనబరిచిన వారికి సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. రూ. 8 వేల విలువ గల హెల్త్ చెకప్ మెడికల్ కూపన్స్ పోలీసులకు ఉచితంగా అందజేశారు. పోలీసుల కుటుంబ సభ్యులకు రూ. 8 వేల విలువ గల హెల్త్ చెకప్ మెడికల్ కూపన్స్ ను రూ. 1000 లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సదరన్ రీజియన్ హోంగార్డు కమాండెంట్ మహేష్ కుమార్, ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, మెడికవర్ హాస్పిటల్ డాక్టర్ సునీల్ యాదవ్, పోలీసు వేల్ఫేర్ హాస్పిటల్ డాక్టర్ స్రవంతి , డిఎస్పీలు బాబు ప్రసాద్, భాస్కర్ రావు, ప్రసాద్, సిఐలు తేజమూర్తి, మన్సురుద్దీన్, అబ్దుల్ గౌస్, నాగరాజా రావు, రామానాయుడు ఆర్ ఐలు నారాయణ, జావేద్, సోమశేఖర్ నాయక్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు



## మెలకువలు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చు :- ఏఓ సురేష్ బాబు



: తుగ్గలి :- వ్యవసాయ రంగంలో మెలకువలు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయాధికారి సురేష్ బాబు తెలిపారు. బుధవారం మండల పరిధిలోని ఉప్పర్లపల్లె గ్రామంలో " పొలం పిలుస్తుంది" కార్యక్రమంను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన వ్యవసాయ సిబ్బంది, స్థానిక రైతులతొ కలిసి పంట పొలాలను పరిశీలించారు. ఏఏ పంటలకు, ఎప్పుడెప్పుడు, ఏఏ ఎరువులు వేయాలి, పంటలకు చీడపీడలు ఆశిస్తే తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యల గూర్చి రైతులకు వివరించారు. అనంతరం ఆయన తెలుగుదేశం పార్టీ నాయకుడు అప్పా వేణు ఆధ్వర్యంలో గ్రామ రైతులతొ సమావేశామయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రాయితీపై ఇస్తున్న వేరుశనగ విత్తనాలు ఎవరికైనా కావాలంటే ఇస్తామన్నారు.అన్నదాత సుఖీభవ అర్హుల జాబితా పై సందేహాలుంటే తన దృష్టికి తీసుకురావాలని ఆయన రైతులకు సూచించారు. కౌలు రైతులు కౌలు కార్డులను తీసుకోవాలని తెలిపారు. రేయిన్ ఫీడ్ ఏరియా డెవలప్మెంట్ ప్రొగ్రాం కి 30 మంది రైతులను ఎంపికచేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ లక్ష్మీనారాయణ, యంపిఈఓ శిరీష, నాగరాజు పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కార్తికేయునికి అమావాస్య పూజలు



మద్దికేర :- మండలకేంద్రమైన మద్దికేర గ్రామంలో వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కి అమావాస్య ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ నిర్వాహకుడు విజయ్ ప్రసాద్ యాదవ్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ జ్యేష్ఠ అమావాస్య ని పురస్కరించుకొని అర్చకుల బృందం వేకువ ఝాముననే శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మూలమూర్తికి పంచాంభృత అభిషేకం, విభూది, కుంకుమ, చందనాల తొ అభిషేకాదులు నిర్వహించామన్నారు. తమలపాకులతొ పూజ చేసి, అర్చనలు, ప్రత్యేక పూజలు చేసామన్నారు. గంధపుష్ప ధూపదీప నైవేధ్యాలు సమర్పించి మంగళహారతి ఇచ్చి భక్తులకు దర్శనం కల్పించామన్నారు. వివిధ గ్రామాలనుండి భక్తులు ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు చేసి ముడుపులు, కానుకలు వేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన భక్తదులకు అర్చకులు తీర్థప్రసాదాలు ఇచ్చి ఆశీర్వాదం చేశారు. తమిళనాడు కి చెందిన శిల్పి నరసింహన్ ను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. దాతల సహాయంతో భక్తులకు అన్నప్రసాదం వితరణ గావించారు.



## ఆత్మహత్య ప్రయత్నం చేసుకున్న పొగాకు రైతు కుటుంబాన్ని ఆదుకోండి.



నంద్యాల : నంద్యాల జిల్లా, మిడుతూరు మండలం, చౌట్కూరు గ్రామానికి చెందిన పొగాకు రైతు మంగళి రామకృష్ణ,47సం.,పురుగుల మందు త్రాగి గుంటూరు వద్ద ఆత్మహత్య ప్రయత్నం చేసుకొనీ , గుంటూరు రైల్వే స్టేషన్ సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందు తున్నాడు. చికిత్స పొందుతున్న మంగలి రామకృష్ణ చౌట్కూరు గ్రామంలో తనకు గల 6 ఎకరాలుసొంత భూమితో పాటు మరో 16 ఎకరాలు , ఆంజనేయస్వామి దేవాలయం కు చెందిన మాన్యం భూమిని కౌలుకు తీసుకొని జిపిఐ మరియు అలయన్స్ వన్ కంపెనీలకు చెందిన పొగాకు పంట వేశారు. పంట కోసం పెట్టుబడిగా మరియు కౌలు చెల్లించుటకు సుమారు 30 లక్షల వరకు ఈ సంవత్సరం అప్పులు చేశాడు. అదేవిధంగా గత మూడు నాలుగు సంవత్సరాల నుండి కౌలు వ్యవసాయంలో పంటలు పండించుటకై లక్షల రూపాయలు అప్పులు చేసిన పండిన పంటలకు గిట్టుబాటు ధర లేక కనీసం పెట్టుబడులు రాక అప్పులు చెల్లించలేక ఇబ్బంది పడుతున్నాడు. ఈ పరిస్థితుల్లో ఈ సంవత్సరం పొగాకు పంట పడినా కూడా సకాలంలో అగ్రిమెంట్ కుదుర్చుకున్న జిపిఐ, మరియు అలయన్స్ కంపెనీలు తాము వద్ద ఉన్న మొత్తం పొగాకును కొనుగోలు చేయకపోవడం వల్ల, అనేకమార్లు కంపెనీల ప్రతినిధులు ఇళ్ల చుట్టూ తిరుగుతున్న కొనుగోలు చేయకపోవడం, గత నెలలో కురుస్తున్నవర్షాల వల్ల పొగాకు నాణ్యత దెబ్బ తింటుందేమో అన్న భయం, మరోవైపు అప్పులు ఇచ్చినవాళ్లు ఒత్తిడి చేయడం వల్ల నిన్నటి దినం సాయంత్రం గుంటూరు రైల్వే స్టేషన్ వద్ద ఆత్మహత్య ప్రయత్నం చేసుకోగా స్థానికులు సమీపంలోని ప్రభుత్వ హాస్పిటల్ లో చేర్చడం వల్ల ప్రస్తుతం గుంటూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ రైతుకు భార్య ప్రమీల తో పాటు ఒక కుమారుడు, కుమార్తె మరియు తమ్ముడు ,నాన్న ఉన్నారు. మంగలి రామకృష్ణ ఆత్మహత్య ప్రయత్నానికి కారణమైన పొగాకు కంపెనీల పైన చట్టపరమైన చర్యలు వెంటనే తీసుకోవాలని, సకాలంలో పొగాకు కొనుగోలుచేయడం లేదని నంద్యాల కలక్టర్ గారికి మరియు %ణాూా%, జాయింట్ కలెక్టర్ గార్లకు రైతు సంఘాల ద్వారాఅనేక మార్లు తెలియజేసి వినతి పత్రాలు సమర్పించినా కూడ సకాలంలోపొగాకు కొనుగోలు చేయించకపోవడం, గత నాలుగు సంవత్సరాల కౌలు వ్యవసాయం చేయడం, సకాలంలో పండిన పంటలకు ప్రభుత్వాలు మద్దతు ధరలు కల్పించకపోవడం రైతు ఆత్మహత్య చేసుకొనుటకు కారణమైనవి. అందుకుప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుంది. కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని రామకృష్ణ కు మెరుగైన వైద్య సేవలు అందించాలని, పొగాకు కంపెనీల పైన కఠినమైన చర్యలు తీసుకుని పొగాకు కొనుగోలు చేయించాలని, వ్యవసాయం కోసం చేసిన అప్పులు చెల్లించుటకు తగిన ఆర్థిక సహకారం అందించి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు టి .రమేష్ కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి టి. రామచంద్రుడు ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని కోరారు . నంద్యాల జిల్లాలో మరిన్ని రైతుల ఆత్మహత్యలు పెరగకుండా ఉండాలంటే సకాలంలో జిల్లా యంత్రాంగం మరియు జిల్లా ప్రజా ప్రతినిధులు జోక్యం చేసుకొని ముఖ్యమంత్రి గారితో మాట్లాడి జిల్లాలో పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయించి, ప్రభుత్వమే రైతుల వద్ద ఉన్న మొత్తం పొగాకును కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని, రైతాంగాన్ని మోసం చేస్తున్న జిపిఐ, ఆలయన్స్ కంపెనీలపై కఠినమైన చర్యలు తీసుకొని వారి ద్వారా ఒప్పందంచేసుకున్న రేట్లప్రకారం పొగాకు కొనుగోలు జరిగేలా చర్యలు

## ఎమ్మిగనూరులో మునిసిపల్ కార్మికుల నిరసనకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగం మద్దతు



కర్నూలు జిల్లా : ఎమ్మిగనూరు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక గారి ఆదేశాల మేరకు, జిల్లా చేనేత విభాగ అధ్యక్షులు శ్రీ యం.కె. శివ ప్రసాద్ గారి నేతృత్వంలో రాష్ట్రవ్యాప్తంగా మునిసిపల్ ఇంజినీరింగ్ విభాగ కార్మికుల డిమాండ్లకు మద్దతుగా జరుగుతున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా, ఎమ్మిగనూరు మునిసిపాలిటీ కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నాకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగం పూర్తి మద్దతు తెలిపింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మునిసిపల్ ఛైర్మన్ డా"రఘు గారు,వైస్ చైర్మన్ డి నజీర్ అహమ్మద్ గారు పాల్గొని వారు మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా విధులు నిర్వహిస్తున్న కార్మికులు తక్కువ జీతాలతో, ఉద్యోగ భద్రత లేకుండా పనిచేస్తున్న దుస్థితిని ప్రభుత్వం గమనించాలని డిమాండ్ చేశారు. వీధిదీపాల నిర్వహణ, పైపులైన్ మరమ్మత్తులు, పార్కులు, డ్రైవింగ్, కంప్యూటర్ ఆపరేషన్ వంటి అనేక విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న కార్మికులు %-% ఉద్యోగ భద్రత, సంక్షేమ పథకాల లబ్ధిలేని పరిస్థితుల్లో జీవన పోరాటం సాగిస్తున్నారని నేతలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా చేనేత విభాగ అధ్యక్షుడు శివ ప్రసాద్ గారు మాట్లాడుతూ "మునిసిపాలిటీల్లో విధులు నిర్వహిస్తున్న కార్మికులు అధిక శారీరక శ్రమతో, తక్కువ వేతనాలతో జీవిస్తున్నారు. ఇప్పటికీ పెన్షన్, హెల్త్ అలవెన్స్, రిస్క్ అలవెన్స్ లాంటి హక్కులు లభించకపోవడం దురదృష్టకరం. కరోనా సమయంలో ప్రాణాలను పణంగా పెట్టి విధులు నిర్వహించిన వీరిని గుర్తించకపోవడం బాధాకరం" అని తెలిపారు. వారికి జీతాలు లేక ఇబ్బంది పడుతున్నారు ఈ ఒక్కరోజు మధ్యాహ్నం భోజన వసతి కల్పించి దగ్గరుండి కార్మికులకు భోజనాలు వడ్డించడం జరిగింది.

**ప్రధాన డిమాండ్లు:**

1. టెక్నికల్ ఉద్యోగులకు ?29,200/- మరియు నాన్ టెక్నికల్ ఉద్యోగులకు ?24,500/- నెల జీతాలు ఇవ్వాలి. 2. 15 సంవత్సరాలపైగా సేవలందిస్తున్న కార్మికులను క్రమబద్ధీకరించాలి. 3. జీతంతో 55 ఆదివారాలు, 17 జాతీయ/రాష్ట్ర సెలవులు, 72 పండుగ సెలవులు ఇవ్వాలి. 4. విధి నిర్వహణలో మరణించిన వారికి ?10 లక్షలు, గాయపడిన వారికి ?5 లక్షలు పరిహారం అందించి కుటుంబ సభ్యులకు ఉద్యోగావకాశం కల్పించాలి. 5. సీనియారిటీ ప్రాతిపదికన జీతాల అమలు. 6. మునిసిపాలిటీల్లో పాలసీ అమలు. 7. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా అన్ని సంక్షేమ పథకాల లబ్ధి కల్పించాలి. ఈ డిమాండ్లు న్యాయమైనవని పేర్కొన్న నాయకులు, ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ చేనేత విభాగ అధ్యక్షులు మీసాలబండ నీలకంఠ, పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప, ప్రధాన కార్యదర్శి కరే రాము, నాయకులు చంద్రశేఖర్, సోమేష్, కడివేల్ల ఉరుకుంద తదితరులు పాల్గొని సంఘీభావం ప్రకటించారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్మికుల అభ్యున్నతికి ఎల్లప్పుడూ తోడుగా నిలుస్తుందని చేనేత విభాగం స్పష్టం చేసింది.

## జులై 6వ తేదిన "తిరుమంజనోత్సవం" :- ఈఓ వీరయ్య





మద్దికేర :- మద్దికేర మండలం పెరవలి గ్రామంలో వెలసిన శ్రీభూదేవి రాజ్యలక్ష్మి సమేత శ్రీరంగనాథస్వామి ఆలయంలో జులై 6వ తేదిన "తిరుమంజనోత్సవం" కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వాహనాధికారి రెబ్బా వీరయ్య తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఆలయ ప్రధాన అర్చకుడు కోమండూరి రంగనాథాచార్యులు బృందం (ఆషాడ శుద్ధ ఏకాదశి ) తొలి ఏకాదశి పండుగ సందర్భంగా ఆదివారం వేకువ ఝామున శ్రీదేవి రాజ్యలక్ష్మి సమేత శ్రీరంగనాథ స్వామి మూలమూర్తులకు పంచాంభృత అభిషేకాదులు నిర్వహించి, నూతన పట్టువస్త్రాలు ఆభరణాలు ధరింపజేసి, వివిధ రకాల పూలమాలలతో సుందరంగా అలంకరణ చేసి, కుంకుమ అర్చన చేసి, గంధపుష్ప ధూపదీప నైవేద్యం సమర్పించి, మంగళహారతి ఇస్తారని తెలిపారు. శ్రీదేవి రాజ్యలక్ష్మి సమేత శ్రీరంగనాథ స్వామి ఉత్సవమూర్తులను ఆలయ ప్రాంగణంలోని కళ్యాణ మండపంలోకి వేంజేసి భక్తాదుల వీక్షనుల మధ్య "తిరుమంజనోత్సవం" కార్యక్రమం వైభవంగా నిర్వహించనున్నామన్నారు. ఈకార్యక్రమంలో పాల్గొనే భక్తులు ఉభయ దాతలు రూ 500/-చెల్లించి గోత్రనామాలతో ప్రత్యేక పూజలు జరిపించుకొనవచ్చని ఆయన తెలిపారు. సాయంత్రం ఐదు గంటలకు శ్రీ స్వామి వారు శేషశయన అలంకరణలో భక్తులకు దర్శనం ఇస్తారని ఆయన తెలిపారు. కావున గ్రామ పెద్దలు ప్రజలు భక్తాదులు ఈ కార్యక్రమాలలో పాల్గొని, శ్రీ స్వామి వారిని సేవించి తీర్థ ప్రసాదములు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

## పంటల మార్పిడి రైతులకు దిగుబడి :- ఏఓ వెంకటరాముడు




: పత్తికొండ :- రైతులు తరచు పంటల మార్పిడి చేయడం ద్వారా అధిక దిగుబడులు వస్తాయని మండల వ్యవసాయాధికారి వెంకటరాముడు తెలిపారు. బుధవారం ఆయన మండల పరిధిలోని చక్కరాళ్ల , చందోలి గ్రామాలలో "పొలం పిలుస్తుంది" కార్యక్రమం ను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన ఆయా గ్రామాలలోని రైతులతో కలిసి పంటపొలాలను పరిశీలించారు. విత్తన శుద్ధి చేసి వితతుకోవాలన్నారు. తెగుళ్లు, చీడపీడలు, సస్యరక్షణ తదితర అంశాల గూర్చి రైతులకు వివరించారు. అనంతరం ఆయన రైతు సేవా కేంద్రాలలో రైతులతో సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకం గురించి వివరించారు. ప్రతి రైతు ఈకేవైసీ చేయించుకోవాలని, లేకపోతే కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఇచ్చే పథకాలు అందవని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రియాజ్ భాష, శ్రీనాథ్, ఏపియంఐపి ఖాజా హుస్సేన్, గ్రామ వ్యవసాయ సహాయకులు సునయన, ఆలింభాష, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ఆత్మకూరు పట్టణంలోని శ్రీ ఆదిత్య జూనియర్ కళాశాల నందు.

**విద్యార్థిని విద్యార్థులకు మాదకద్రవ్యంల వాటి దుష్పరి నామములు గూర్చి అవగాహన సదస్సు.**




ఆత్మకూరు : రాజశ్రీ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సుపెరింటెండెంటు నంద్యాల వారు ఎస్ రవి కుమార్ వారి ఆదేశాల మేరకు ఆత్మకూర్ ప్రొహిబిషన్ మరియ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఈ. మోహన్ రెడ్డి వారి సిబ్బంధితో కలిసి శ్రీ ఆదిత్య జూనియర్ కళాశాల ఆత్మకూర్ పట్టణము నందు విద్యార్థిని , విద్యార్థులకు మాదక ద్రవ్యముల వినియోగము , వాటి దుష్పరిణామంలు, గూర్చి అవగాహన సదస్సు నిర్వహించడమైనది . ఈ కార్యక్రమములో కళాశాల ప్రిన్సిపాల్ మరియు కాలేజీ లెక్చరర్లు పాల్గొన్నారు . తదుపరి ఎవరైనా మాదక ద్రవ్యములు తయారుచేసిన రవాణా చేసిన అమ్మిన మాకు సమాచారం ఇవ్వాల్సిందిగా కోరడమైనది సమాచారం కొరకు టోల్ ఫ్రీ.నో.14405, ఫోన్. 9440902585, 8328307774, 9177299067

## కృష్ణాపురం లేఔట్ నందు మంజూరు అయి వివిధ నిర్మాణ దశలో ఉన్న లబ్ధిదారులకు ఆర్థిక సహాయం క్రింద అమౌంట్ క్రెడిట్.



ఆత్మకూరు జూన్ 25. : ఆత్మకూరు మండలం లోని కృష్ణాపురం లేఔట్ నందు మంజూరు అయ్యి వివిధ నిర్మాణ దశలలో ఉన్న బిసి, ఎస్.ఎస్టి లబ్దిదారులకు అదనపు ఆర్థిక సహాయం క్రింద అమౌంట్ క్రెడిట్ అయినందున లబ్దిదారులకు జిల్లా గృహనిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ హరిగోపాల్ గృహ నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసుకోవాలని అవగాహనా కల్పించారు ఈ కార్యక్రమంలో డి ఈ నాగరాజు ,ఎ.ఇ ఉమా మహేశ్వర రెడ్డి మరియు వర్క్ ఇన్స్పెక్టర్లు నాయక్ పాల్గొన్నారు.

## రెషన్ షాప్ డీలర్ లతో... తహసీల్దార్ సుధీర్ సమావేశం.



వరదయ్యపాలెం, : ప్రజలకు ఇబ్బంది లేకుండా నిత్యావసరకుల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని తహసీల్దార్ సుధీర్ సూచించారు.26 వ తేదీ నుండి 30 వ తేదీ వరకు దివ్యాంగులు, సీనియర్ సిటిజెన్ లకు వారింటివద్దకే బియ్యం పంపిణీ చేయాలని, ప్రభుత్వం నిర్ణయంకు కట్టుబడి పనిచేయాలని సూచించారు.ఈ సందర్భంగా డీలర్లు మాట్లాడుతూ తునిక యంత్రాలు సాంకేతిక తలెత్తకుండా చూసుకోవాలని తహశీల్దార్ కు తెలిపారు.చెంచుకృష్ణయ్య, రవి, లోకనాదం ,సోమసుందరం,బుజ్జమ్మ, బాబు,తదితర రేషన్ షాప్ ల డీలర్ లు పాల్గొన్నారు.

## పచ్చి రొట్టె ఎరువులతో భూసారం పెంపు.

**(వడ్లరామాపురంశ్రీపతిరావుపేతగ్రామాలలోపొలంపిలుస్తుంది కార్యక్రమం).**




అత్మకూరు : ఆత్మకూరు మండలం లోని వడ్ల రామాపురం మరియు శ్రీపతిరావు పేట గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది .ఇందులో మండల వ్యవసాయ అధికారిని హేమలత మాట్లాడుతూ వరి, మొక్కజొన్న పంటలలో యాజమాన్య పద్ధతులు వివరించారు .మొక్కజొన్న పంటలు కత్తెర పురుగు నివారణకు కిలో విత్తనానికి 6 ఫోర్టాన్లియా డియో తో విత్తన శుద్ధి చేసుకోవాలని తెలిపారు. వరి విత్తనాలను ఇచ్చే ముందు కేజీ విత్తనానికి 8 గ్రాముల సుడోమనాస్తో విత్తన శుద్ధి చేసుకోవాలని సూచించారు .రైతులకు జీలుగ విత్తనాలు సబ్సిడీ కింద ఇవ్వబ%ణ%నని తెలిపారు. రైతులు రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి స్థిరమైన దిగుబడులు తీసుకోవచ్చని తెలిపారు. కందులు %ా=+%- 52 చిరు సంచులు విత్తనాలు రైతులకు పంపిణీ చేశారు. గ్రామాలలోని రైతులందరూ తమ రైతు సేవా కేంద్రాల్లో పంట నమోదు మరియు ఈకేవైసీ తప్పనిసరిగా చేసుకోవాలని తెలిపారు. ఉద్యానవన శాఖ అధికారిని చందన మరియు ఫీల్డ్ మేనేజర్ ఫిరోజ్ పామాయిల్ తోటను పరిశీలించి రైతులకు తగు సూచనలు ఇవ్వడం జరిగింది .ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రాజశేఖర్, రైతు సేవ కేంద్ర సిబ్బంది శ్రీలత మూర్తుజావలి మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

## ఈవీ స్కూటర్ ధరలు తగ్గించేలా హీరో సూపర్ ప్లాన్.. సరికొత్త కాన్సెప్ట్‌తో నయా ఈవీ విడుదల



ఇటీవల ఈవీ స్కూటర్ల జోరు దేశంలో బాగా పెరిగింది. ముఖ్యంగా మధ్య తరగతి ప్రజలు ఈవీ స్కూటర్ల వాడకాన్ని ఇష్టపడుతున్నారు. ఈ నేపథ్యంలో అన్ని కంపెనీలు బడ్జెట్ ఫ్రెండ్లీ ఈవీ స్కూటర్లను లాంచ్ చేస్తున్నాయి. తాజాగా ఈవీ స్కూటర్ల ధరలు తగ్గించేలా హీరో కంపెనీ సూపర్ ప్లాన్ వేసింది. ఆ ప్లాన్‌కు అనుగుణంగా కొత్త ఈవీను కూడా మార్కెట్‌లో లాంచ్ చేయనుంది. హీరో మోటోకార్ప్ కంపెనీకు చెందిన విడా జూలై 1, 2025న తన తదుపరి ఎలక్ట్రిక్ స్కూటర్ విడా వీఎక్స్‌ను లాంచ్ చేయనున్నట్లు తెలిపింది. భారతీయులకు తక్కువ ధరకు ఈవీ అందించాలనే ఉద్దేశంతో కంపెనీ ఓ కొత్త ప్రణాళిక వేసింది. హీరో తీసుకొచ్చిన ఈ ప్రణాళికతో భవిష్యత్‌తో ఈవీ వాహన రంగంలో పెను సంచలనాలకు కారణం అవుతుందని నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం అందరూ బ్యాటరీతో సహా ఈవీను కొనుగోలు చేస్తున్నారు. దీంతో ఈవీ స్కూటర్ ధర అమాంతం పెరుగుతుంది. అయితే ఈ సమస్యకు చెక్ పెట్టేలా సబ్‌స్క్రిప్షన్ బ్యాటరీ విధానంతో హీరో ఈవీ కొత్త ప్రణాళికను పరి చేసింది. వీఎక్స్2 ఈవీ బ్యాటరీ-యాజ్-ఎ-సర్వీస్ (బీఏఏఎస్) ప్లాన్‌తో లాంచ్ చేసింది. వినియోగదారులు స్కూటర్‌ను మాత్రమే కొనుగోలు చేసి దాని బ్యాటరీకు మాత్రం సబ్‌స్క్రిప్షన్‌ను చెల్లించాల్సి ఉంటుంది. హీరో తీసుకొచ్చిన ఈ కొత్త ప్రణాళికతో ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల ముందస్తు ధరలు భారీగా తగ్గుతాయని నిపుణులు చెబుతున్నారు. ఈ మోడల్ కింద, వినియోగదారులు సౌకర్యవంతమైన సబ్‌స్క్రిప్షన్ ప్లాన్స్‌ను ఎంచుకోవాల్సి ఉంటుంది. బ్యాటరీ నిర్వహణతో పాటు భర్తీ విషయానికి వస్తే ఆ బాధ్యతలు సబ్‌స్క్రిప్షన్ విధానంలో ఉంటాయి కాబట్టి ధర భారీగా తగ్గుతుంది. హీరో విడా వీఎక్స్2 ఈవీ స్కూటర్ హై-ఎండ్ విడా వీ2 స్కూటర్‌కు బడ్జెట్- ఫ్రెండ్లీ ప్రత్యామ్నాయమని ఆ కంపెనీ ప్రతినిధులు చెబుతున్నా. ఈ రెండు స్కూటర్లు కొంత అంతర్గత హార్డ్‌వేర్‌లు ఒకే మాదిరిగా ఉంటాయి. వీఎక్స్-2 సరళమైన మరింత ఆచరణాత్మక డిజైన్‌తో ఆకర్షిస్తుంది. డిస్క్ కు బదులుగా డ్రమ్ బ్రేక్లు, చిన్న టీఎఫ్‌టీ డిస్‌ప్లేతో పాటు సింగిల్ సీట్ సెటప్‌తో వస్తుంది. అందువల్ల ఈ స్కూటర్ బజాజ్ చేతక్ 3001, ఏథర్ 450ఎక్స్‌కు గట్టి పోటీనిస్తుంది.

## మొబైల్ రీఛార్జ్ ప్లాన్స్ 28 రోజులే ఎందుకు ఉంటాయి? బిజినెస్ మైండ్ అంటే ఇదే..



సాధారణంగా మొబైల్ రీఛార్జ్ చేసుకోవాలంటే 30 రోజుల వ్యాలిడిటీ కాకుండా 28 రోజులే ఉంటాయి. మరి నెల మొత్తం కాకుండా కేవలం 28 రోజులో ఎందుకు ఉంటాయోనని మీరెప్పుడైనా ఆలోచించారా? దీన్ని బట్టి చూస్తే కంపెనీ బిజినెస్ మైండ్ ఎలాంటి ఉంటుందో అర్థమైపోతుంటుంది.. భారతదేశంలో ఇంటర్నెట్ వినియోగదారుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. ప్రముఖ టెలికాం కంపెనీలు కస్టమర్లను ఆకర్షించడానికి వివిధ రకాల ప్రీపెయిడ్, పోస్ట్‌పెయిడ్ ప్లాన్‌లను ప్రవేశపెడుతున్నాయి. చాలా కంపెనీల రీఛార్జ్ ప్లాన్‌లలో చాలా వరకు 28 రోజులకు సంబంధించినవి. కంపెనీలు నెల కూడా పూర్తి చేయకుండా 28 రోజుల ప్లాన్‌లను ప్రవేశపెట్టడం వెనుక ఒక పెద్ద వ్యాపార వ్యూహం ఉంది. ప్రారంభంలో కొన్ని కంపెనీలు మాత్రమే 28 రోజుల ప్లాన్‌లను ప్రవేశపెట్టాయి. కానీ ఇప్పుడు చాలా కంపెనీలు ఈ పద్ధతిని అనుసరిస్తున్నాయి. వారు ప్రతి నెలా ప్లాన్‌లను ప్రవేశపెడితే, వినియోగదారులు సంవత్సరంలో 12 సార్లు మాత్రమే రీఛార్జ్ చేసుకోవాలి. కానీ వాస్తవం ఏమిటంటే 28 రోజుల ప్లాన్‌లతో వినియోగదారులు సంవత్సరంలో 13 సార్లు రీఛార్జ్ చేసుకోవాలి. 28 రోజుల ప్లాన్‌లను ఉపయోగించడం ద్వారా మీరు 30 రోజుల నెలల్లో 2 రోజులు తక్కువ, 31 రోజుల నెలల్లో 3 రోజులు తక్కువ పొందుతారు. దీని వలన దాదాపు ఒక నెల అదనంగా వస్తుంది. అందుకే సంవత్సరానికి 12 రీఛార్జ్‌లకు బదులుగా, మీరు 13 రీఛార్జ్‌లు చేయాలి. ఫిబ్రవరిలో 29 రోజులు ఉన్న సంవత్సరాల్లో ఆ విధంగా ఒక అదనపు రోజు కూడా అందుబాటులో ఉంటుంది. ఈ వ్యూహం ద్వారా టెలికాం కంపెనీలు ప్రతి సంవత్సరం ఒక అదనపు నెల రీఛార్జ్ ప్రయోజనాన్ని పొందుతాయి. అయితే ఇటీవల కోర్టు ఆదేశాలతో కొంత ఎక్కువ రీఛార్జ్ ప్లాన్‌తో 30 రోజుల పాటు వ్యాలిడిటీ కూడా అందిస్తున్నాయి.

## పాలసీదారుడు, నామినీ ఇద్దరు మరణిస్తే డబ్బు ఎవరికి అందిస్తారు? చట్టం ఏం చెబుతోంది?

కొన్ని కంపెనీలు క్లెయిమ్‌ల త్వరిత పరిష్కారం కోసం నిబంధనలు సడలిస్తున్నాయి, ఉదాహరణకు ఈ సందర్భాలలో కోర్టు నుండి ఆర్డర్ కోసం వేచి ఉండటానికి బదులుగా, క్లెయిమ్ సెటిల్‌మెంట్ నుండి వచ్చిన మొత్తాన్ని ఎలా విభజించాలో వారసులు అంగీకరిస్తే.. ఎప్పుడు ఎవరికి ఎలాంటి ప్రమాదం జరుగుతుందో చెప్పని పరిస్థితి. ఈరోజుల్లో రకరకాల అనారోగ్య సమస్యలు, రోడ్డు ప్రమాదాలు ఇలా ఎన్నో రకాల ప్రమాదాల కారణంగా చాలా మంది మరణిస్తున్నారు. అందుకే ప్రతి ఒక్కరికి ఇన్సూరెన్స్ ఉండాలని సూచిస్తుంటారు నిపుణులు. కొన్నిసార్లు మనం ఎప్పుడూ ఊహించని పరిస్థితులు తలెత్తుతాయి. జూన్ 12న అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా ప్రమాద సంఘటనను తీసుకోండి. ఈ భయంకరమైన ప్రమాదం గురించి ఎవరికైనా కనీసం ఆలోచన ఉందా? ఇప్పుడు ఓ ప్రశ్న తలెత్తుతుంది. బీమా పాలసీలో పాలసీదారుడు, నామినీ ఇద్దరూ మరణిస్తే బీమా డబ్బులు ఎవరికి అందుతాయి?

## సింగయ్య మరణం ముమ్మాటికి జగన్ చేసిన హత్యే

### ఒక దళితున్ని బలి తీసుకొని మళ్లీ బుకాయిస్తున్నాడు

### జగన్ కు అసలు నైతిక విలువలు ఉన్నాయా

### అనంతరం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆగ్రహం

### జగన్ పై చట్ట ప్రకారం చర్యలు తప్పవన్న దగ్గుపాటి




అనంతపురం : పల్నాడు జిల్లాలో జరిగిన సింగయ్య మరణం ముమ్మాటికి జగన్ చేసిన హత్యేనని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. సింగయ్య మృతి విషయంలో వైసీపీ నాయకులు చేస్తున్న వ్యాఖ్యల మీద ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఉనికి కోసం బల ప్రదర్శనలు చేస్తూ రాష్ట్రంలో సొంత పార్టీ కార్యకర్తలను కూడా జగన్ బలి తీసుకుంటున్నారన్నారు. ప్రభుత్వం అనుమతులు లేవని ముందే చెప్పినప్పటికీ వినకుండా ఏదో ఒక అలజడి సృష్టించాలన్న ఉద్దేశంతోనే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారన్నారు. పల్నాడు జిల్లాలో జగన్ కు కేవలం మూడు వాహనాలకు మాత్రమే అనుమతి ఇచ్చారని కానీ ఆయన ఇతర ప్రాంతాల నుంచి కార్యకర్తలను తీసుకొచ్చి ఒక బల ప్రదర్శనకు దిగారన్నారు. అనుమతులు లేకుండా వేలమందితో ర్యాలీ చేశారని దాని ఫలితంగానే జగన్ వాహనం కింద సింగయ్య పడ్డారన్నారు. తాను చేసిన తప్పు ఒప్పుకోకుండా ప్రభుత్వంతో పాటు పోలీసుల మీద బురద జల్లుతున్నారన్నారు. 679 మంది పోలీసులను జగన్ పర్యటనలో బందోబస్తుకు పెట్టారన్నారు. బెట్టింగులు కట్టి ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి విగ్రహావిష్కరణకు జగన్ వెళ్లారంటే జగన్ ను ఏమనాలో తెలియడం లేదన్నారు. ఆయనకు ఎక్కడ శవం కనిపిస్తే అక్కడ వాలిపోతారని దాన్ని రాజకీయం చేసేందుకు ఎన్నో కుట్రలు పన్నుతారని దగ్గుపాటి విమర్శలు చేశారు. జగన్ హయాంలో దళితులు చనిపోతే కనీసం పట్టించుకోలేదని ఇప్పుడు సింగయ్య లాంటి దళిత సోదరుడు మరణిస్తే దానికి నైతిక బాధ్యత వహించకుండా బుకాయిస్తున్నాడన్నారు. గతంలో పవన్ కళ్యాణ్, నారా లోకేష్ పర్యటనలను ఏ విధంగా అడ్డుకున్నారో ప్రజలంతా చూశారన్నారు. సింగయ్య మృతిని జాతీయ ఎస్సీ కమిషన్ సీరియస్‌గా తీసుకోవాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు.

# ఎమర్జెన్సీ సమయంలో దేశం కోసం కష్టపడిన వారిని గౌరవించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్




అనంతపురం, : ఎమర్జెన్సీ సమయంలో దేశం కోసం కష్టపడిన వారిని గౌరవించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు.బుధవారం అనంతపురం జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా టూరిజం శాఖ ఆధ్వర్యంలో అత్యవసర పరిస్థితి విధించి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా స్వతంత్ర భారత చరిత్రలో ఒక చీకటి అధ్యాయం అంటూ సంవిధాన్ హత్య దివస్ - 2025 (లాంగ్ లైవ్ డెమెక్రసీ)ను నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని ఎమర్జెన్సీపై ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్ ని జిల్లా కలెక్టర్ తిలకించారు (పరిశీలించారు.) అనంతరం భరతమాత చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన వందనం చేశారు, మోర్ పవర్ టు డెమోక్రసీ, లాంగ్ లైవ్ డెమోక్రసీ, వందేమాతరం, భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 1975 జూన్ 25 న దేశం లో ఎమర్జెన్సీ విధించిన సమయంలో దేశం కోసం జైళ్లకు వెళ్లి కష్టపడిన వారిని గౌరవించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఎమర్జెన్సీ సమయంలో దేశం కోసం జిల్లా నుంచి చిత్త శుద్ధితో ఉద్యమాలు, పోరాటాలలో పాల్గొని, ఉద్యమలలో వారు అనుభవించిన కష్టలు వారి అనుభవాలను పెద్దలు కండ్లకు కట్టినట్టుగా ఒక సినిమా చూచిన విదంగా వివరించారని వీరికి సందర్భంగా ధన్యవాదాలు తెలియజేసారు.ప్రతి సంవత్సరం జూన్ 25న సంవిధాన్ హత్య దినం నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీచేసిందన్నారు.సంవిధాన్ హత్య దినం మనకు చరిత్ర ను గుర్తు చేయడమే కాదు భవిష్యత్ తరాలకు ఇది ఒక బోధనగా నిలుస్తుందని, మనం ప్రస్తుతం ప్రజా స్వామ్య వ్యవస్థను బలోపేతం చేయవలసిన బాధ్యత ను గుర్తు చేస్తుందన్నారు. భారత రాజ్యాంగం ప్రజల స్వేచ్ఛ సమానత్వం న్యాయానికి పునాది వేసిన గొప్ప పత్రముగా నిలుస్తుంది అన్నారు. మా తాతగారు స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారాని, అదే స్పూర్తితో ఎమర్జెన్సీ సమయంలో కూడా ఉద్యమాలలో పాల్గొనడం జరిగిందన్న వివరాలను చిన్నప్పుడు తాతగారి నుండి తెలుసుకోవడం జరిగిందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు పి 4 విధానంతో పేద ప్రజల ఆదుకొని వారిని అభివృద్ధి చేయాలని సంకల్పంతో ఉన్నారని, స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణాననికి అధికారులు చిత్తశుద్ధితో పని చేయడం జరుగుతుందని తెలిపారు.ఎమర్జెన్సీ సమయంలో ఉద్యమాలలో పాల్గొన్న వారికి కొన్ని రాష్ట్రంలో పెన్షన్లు మంజూరు చేసియున్నారని సమావేశంలో పాల్గొన్న వక్తలు కలెక్టర్ గారి దృష్టికి తీసుకురావడం జరిగిందని, పెంచన్లు మంజూరుకు సంబంధించి రాష్ట్ర స్థాయి అధికారులతో చర్చి తగిన చర్యలు తీసు కోవడం జరుగుతుందని వారికి కలెక్టర్ సూచించారు. అనంతరం ఎమర్జెన్సీ సమయంలో జిల్లా నుంచి పాల్గొన్న వారిని జిల్లా కలెక్టర్ శాలువల తో సన్మానించారు. అంతకు ముందు జిల్లా వాసులైన పరుచూరి రమేష్, శ్రీరంగయ్య, సంధ్యావందనం బద్రీనాథ్, జగన్మోహన్ రావులు ఎమర్జెన్సీని సమయం లో వారు పోరాటాల ఎదుర్కొన్న కష్టాలు,వారి అనుభవాలను సమావేశంలో వివరించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, జిల్లా టూరిజం శాఖ అధికారి జయకుమార్ బాబు, జిల్లా సైనిక్ సంక్షేమ శాఖ అధికారి పి.తిమ్మప్ప, డివిఈవో వెంకటరమణనాయక్, డిసిఓ అరుణకుమారి, ఆర్.అండ్.బి ఎస్ఈ రాజగోపాల్, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, ఆర్టీసీ ఆర్ఎం సుమంత్ ఆర్.ఆదోని, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్ లు వసంతలత, యుగేశ్వరి దేవి, రియాజుద్దీన్, ఏఓ అలెగ్జాండర్, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## షెడ్యూల్ కులాలు, షెడ్యూలు తెగల వారికి లక్ష్యం మేరకు

# లబ్ధి చేకూర్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలి

### ప్రభుత్వం నుండి అందే సహాయ సహకారాలను పూర్తిస్థాయిలో అందేలా చూడాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,



అనంతపురం, : షెడ్యూల్ కులాలు, షెడ్యూలు తెగల వారికి లక్ష్యం మేరకు లబ్ధి చేకూర్చేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సాంఘిక / గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల కాంపోనెంట్ మానిటరింగ్ కమిటీ జిల్లా స్థాయి సమీక్ష సమావేశాన్ని సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ పథకంలో 17.08 శాతం ఎస్సీలకు, 5.53 శాతం ఎస్టీలకు వ్యయానికి సంబంధించిన శాతం ఖర్చు చేసేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీలకు అందించాల్సిన పథకాల లబ్ధి పూర్తిగా అందించాలని, ఇందులో ఎప్పటికప్పుడు పురోగతి ఉండాలన్నారు. షెడ్యూల్ కులాలు, షెడ్యూలు తెగల వారికి ప్రభుత్వం నుండి అందే సహాయ సహకారాలను పూర్తిస్థాయిలో అందేలా చూడాలని ఆదేశించారు. ఆయా శాఖల పరిధిలో గత ఆర్థిక సంవత్సరంలో ఎంత లక్ష్యం ఇచ్చారు, ఈ ఏడాది కూడా అదే లక్ష్యాన్ని నిర్దేశించాలని, దానిని సాధించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సాయిల్ హెల్త్ కార్డులను ఎస్సీ లబ్ధిదారులకు లక్ష్యం మేరకు ఇవ్వాలని, స్త్రీ నిధి కింద మహిళలకు రుణాలు అందజేయాలన్నారు. ధర్తి ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ పథకం కింద అన్ని పథకాలను అమలు చేసి దేశస్థాయిలో జిల్లా మొదటి స్థానంలో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పిఎంఈజిపి రుణాలకు సంబంధించి యూనియన్ బ్యాంక్ పరిధిలో సక్రమంగా మంజూరు చేయడం లేదని పలు ఫిర్యాదులు వస్తున్నాయని, దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు రుణాలు మంజూరయ్యేలా జీఎం డిఐసి మానిటర్ చేయాలన్నారు. జిల్లాకు కేటాయించిన సర్వేపల్లి రాధాకృష్ణన్ కిట్ లను పూర్తి స్థాయిలో వచ్చేలా చూసి లబ్ధిదారులకు అందించాలన్నారు. ఆయా శాఖల పరిధిలో ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి కేటాయించిన లక్ష్యం మేరకు పూర్తిస్థాయిలో లబ్ధి చేకూర్చాలని ఆదేశించారు.ఈ సమావేశంలో డిటిడ బ్ల్యూఓ రామాంజనేయులు, జడ్పి సిఈఓ శివశంకర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, డిసిఓ అరుణకుమారి, ఐసిడిఎస్ పిడి నాగమణి, సిపిఓ అశోక్ కుమార్, హౌసింగ్ పిడి శైలజ, సమగ్ర శిక్ష ఏపీసీ శైలజ, పీఆర్ ఎస్ఈ జహీర్ అస్లాం, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీనివాస యాదవ్, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, మెప్మా పిడి విశ్వజ్యోతి, పశుసంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, ఏపీఎంఐపి పీడీ రఘునాథరెడ్డి, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, ఐసిడిఎస్ పిడీ నాగమణి, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సురేష్, ఆర్.అండ్.బి ఎస్ఈ రాజగోపాల్, డిపిఓ నాగరాజు నాయుడు, డివిఈవో వెంకటరమణ నాయక్, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, ఆయా శాఖల శాఖల అధికారులు,పాల్గొన్నారు.

## జూలై 1 నుంచి ఈ వాహనాలకు పెట్రోల్, డీజిల్ బంద్.. కొత్త టెక్నాలజీ!




డేటాను పర్యవేక్షించడానికి ఎక్కువగా ఫ్లాగ్ చేయబడిన వాహనాలతో ఇంధన స్టేషన్లను గుర్తించడానికి కఠినమైన నిర్ణయాల అమలుకు ఢిల్లీ రవాణా శాఖ 100 ప్రత్యేక బృందాలను నియమించింది. ఢిల్లీ, పొల్యూషన్‌ను శుభ్రం చేయడానికి పాత బీఎస్ ప్రమాణాల వాహనాలను తొలగించడం.. ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ కెమెరాల ద్వారా గుర్తించి అన్ని వాహనాల లైఫ్ టైమ్ అయిపోయిన వాహనాలను జూలై 1 నుండి ఢిల్లీలోని పెట్రోల్ బంకుల్లో ఇంధనం నింపడానికి అనుమతించబోమని కమిషన్ ఆఫ్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ ప్రకటించింది.

10 సంవత్సరాల కంటే పాత డీజిల్ వాహనాలు, 15 సంవత్సరాల కంటే పాత పెట్రోల్ వాహనాల జీవిత కాలం అయిపోయిన వాహనంగా పరిగణిస్తారు. %జూావీ% ప్రకారం, ఈ నిషేధం నవంబర్ 1 నుండి గురుగ్రామ్, ఫరీదాబాద్, ఘజియాబాద్, గౌతమ్ బుద్ధ నగర్, సోనిపట్‌లకు విస్తరించనున్నారు. అలాగే ఏప్రిల్ 1, 2026 నుండి మిగిలిన ప్రాంతాలను కవర్ చేస్తుంది.

**3.63 కోట్లకు పైగా వాహనాలను తనిఖీ:** ఢిల్లీలోని 500 ఇంధన కేంద్రాలలో కెమెరాలను ఏర్పాటు చేశామని, దీనివల్ల వాహన డేటా రియల్ టైమ్ ట్రాకింగ్ సాధ్యమవుతుందని సభ్యుడు డాక్టర్ వీరేంద్ర శర్మ అన్నారు. ఇప్పటివరకు ఈ వ్యవస్థ 3.63 కోట్లకు పైగా వాహనాలను తనిఖీ చేసిందని, వాటిలో 4.90 లక్షల వాహనాలను లైఫ్ టైమ్ నిలిచిపోయినట్లు గుర్తించామని చెప్పారు. 29.52 లక్షల వాహనాలు తమ కాలుష్య నియంత్రణ ధృవీకరణ పత్రాన్ని పునరుద్ధరించాయని, ఫలితంగా రూ.168 కోట్ల విలువైన చలాన్లు జారీ చేసినట్లు శర్మ చెప్పారు.

**100 ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు:** డేటాను పర్యవేక్షించడానికి ఎక్కువగా ఫ్లాగ్ చేయబడిన వాహనాలతో ఇంధన స్టేషన్లను గుర్తించడానికి కఠినమైన నిర్ణయాల అమలుకు ఢిల్లీ రవాణా శాఖ 100 ప్రత్యేక బృందాలను నియమించింది. ఢిల్లీ, పొల్యూషన్‌ను శుభ్రం చేయడానికి పాత బీఎస్ ప్రమాణాల వాహనాలను తొలగించడం చాలా ముఖ్యం అని శర్మ అన్నారు. వాయు కాలుష్యంలో ఈ వాహనాలు పెద్ద పాత్ర పోషిస్తాయి. ఇప్పుడు పారదర్శకమైన, డిజిటల్, జవాబుదారీ వ్యవస్థ అమలు చేసినందున ఈ వ్యవస్థను మరింత ప్రభావవంతంగా చేయడానికి టోల్ కేంద్రాలలో కూడా దీనిని ఉపయోగిస్తారు. దీని కోసం సుమారు 100 అమలు బృందాలు పని చేస్తాయి. వాహనాలు ఇంధన స్టేషన్ల వద్దకు చేరుకున్నప్పుడు వ్యవస్థ స్వయంచాలకంగా లైసెన్స్ ప్లేట్ నంబర్‌లను స్కాన్ చేస్తాయి.

ఇది వాహన డేటాబేస్‌తో డేటాను క్రాస్-రిఫరెన్స్ చేస్తుంది. ఇది రిజిస్ట్రేషన్ వివరాలు, ఇంధన రకం, వాహనం వయస్సు వంటి సమాచారాన్ని సేకరిస్తుంది. ఒక వాహనం చట్టపరమైన కాలపరిమితికంటే ఎక్కువగా ఉన్నట్లు తేలితే, దానిని ఎండ్ ఆఫ్ లైఫ్‌గా గుర్తిస్తారు. ఫ్లాగ్ చేసిన తర్వాత పెట్రోల్ బంకుల్లో పెట్రోల్, డీజిల్ వేయొద్దని హెచ్చరిక ద్వారా అలర్ట్ చేస్తుంది. దీంతో అలాంటి వాహనాలకు పెట్రోల్ గానీ,డీజిల్ గానీ వేయరు. ఉల్లంఘనను రికార్డ్ చేసి అమలు సంస్థలకు పంపుతుంది. వారు వాహనాన్ని స్వాధీనం చేసుకోవడం లేదా స్క్రాప్ చేయడం వంటి తదుపరి చర్యలు

# మెంతులను ఇలా వాడారంటే..100 ఏళ్లు మీ గుండె సేఫ్..! తప్పక తెలుసుకోండి..







మెంతులతో ఆరోగ్యానికి అనేక లాభాలు ఉన్నాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అనేక వైద్య పరిశోధనలు సైతం మెంతులు శరీరానికి ఎంతో మేలు చేస్తాయని చెబుతున్నాయి.. ముఖ్యంగా రాత్రి పూట నీళ్లల్లో నానబెట్టిన మెంతి నీరు ఉదయాన్నే తీసుకుంటే ఫలితాలు అధికంగా ఉంటాయట. అయితే, మెంతులను తినేందుకు ఇంతకంటే మెరుగైన, శక్తివంతమైన పద్ధతి మరొకటి ఉందని చెబుతున్నారు. అదేంటంటే.. మెంతులను నెయ్యిలో వేయించి పాలలో కలుపుకుని తీసుకోవడం వల్ల అమోఘమైన ఆరోగ్య రహస్యాలు దాగి ఉన్నాయని చెబుతున్నారు. ఆ సీక్రెట్స్ ఏంటో తెలియాలంటే పూర్తి వివరాల్లోకి వెళ్ళాిందే..ఉదయాన్నే ఖాళీ కడుపుతో గ్లాసుడు మెంతి నీళ్లు తాగితే ఆరోగ్యానికి మంచిదని నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం చాలామంది ఇది ఫాలో అవుతున్నారు కూడా. పరగడుపునే ఈ నీటిని తీసుకోవటం వల్ల రక్తంలో షుగర్ లెవల్స్ కంట్రోల్ లో ఉంటాయి. బరువు తగ్గడానికి కూడా హెల్ప్ అవుతుంది. అయితే పోషకాహార నిపుణుల ప్రకారం.. అదే మెంతులను నెయ్యిలో వేయించి పాలలో కలుపుకుని తీసుకోవడం వల్ల ఊహించని లాభాలు ఉన్నాయని చెబుతున్నారు.

సాధారణంగా మెంతులు చేదుగా ఉంటాయి. కానీ వాటిని నెయ్యిలో దోరగా వేయించడం వల్ల ఆ చేదుదనం చాలా వరకు తగ్గిపోతుందట. పైగా వీటికి చక్కటి సువాసన వస్తుంది. ఇలా వేయించిన మెంతులకు మంచి రుచి పెరగడంతో పాటు ఆరోగ్య ప్రయోజనాలు రెట్టింపు అవుతాయని చెబుతున్నారు. మెంతులలో మంచి ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. దీనిని నెయ్యితో వేయించినప్పుడు నెయ్యిలోని ఆరోగ్యకరమైన కొవ్వులు జీర్ణక్రియను సులభతరం చేస్తాయి. ఇది మలబద్ధకం, గ్యాస్ వంటి సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. వేయించిన మెంతులను పాలలో కలపడం వల్ల ప్రయోజనాలు మరింత పెరుగుతాయి. మెంతులు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో అద్భుతంగా పనిచేస్తాయి. నెయ్యితో కలిపి తీసుకున్నప్పుడు ఈ గుణం మరింత ప్రభావవంతంగా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు. మెంతులలో ఉండే యాంటీఆక్సిడెంట్లు శరీరంలో ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. నెయ్యితో కలిసినప్పుడు ఇవి రక్తంలోని చెడు కొలెస్ట్రాల్ ను నియంత్రించి, గుండె ఆరోగ్యాన్ని కాపాడతాయి. వేయించిన మెంతులు పాలతో కలపడం వల్ల అదనపు ప్రయోజనాలు అందుతాయి. పాలు కడుపులో మంట, అసౌకర్యం వంటి సమస్యలను తగ్గించి ఉపశమనాన్ని కలిగిస్తాయి. మెంతులు పేగుల ఆరోగ్యానికి మేలు చేస్తే, పాలు కడుపుకు చల్లదనాన్నిస్తాయి. ఈ రెండింటి కలయిక జీర్ణవ్యవస్థకు ఒక వరం లాంటిది. ఈ మిశ్రమం శరీరంలో పోషకాల శోషణను మెరుగుపరుస్తుంది. ఇందుకోసం ఒక టీస్పూన్ మెంతులను కొద్దిగా నెయ్యిలో దోరగా వేయించి, వాటిని ఒక గ్లాసు గోరువెచ్చని పాలలో కలుపుకుని రాత్రి పడుకునే ముందు లేదా ఉదయం తాగవచ్చు.

# రాత్రిపూట ఇలాంటి లక్షణాలు కనిపిస్తే బీ అలర్ట్ మీ కిడ్నీలు డేంజర్‌లో ఉన్నట్టే..!



రాత్రి నిద్ర లేస్తే.. విశ్రాంతి లేకపోవడం, నిద్రపోవడంలో ఇబ్బంది, తరచుగా మేల్కొవడం, నిద్ర నాణ్యత సరిగా లేకపోవడం వంటివి మూత్రపిండాల సంబంధిత సమస్యకు సంకేతం కావచ్చు అంటున్నారు వైద్యులు. నిద్రలో తరచుగా కండరాల నొప్పులు, ఆకస్మిక కుదుపులు అలసటను మాత్రమే సూచిస్తాయి. అవి కాల్షియం, ఎలక్ట్రోలైట్ అసమతుల్యతను సూచిస్తాయి. ఇది మూత్రపిండాల వైఫల్యం వల్ల సంభవించవచ్చు. మన శరీరాన్ని శుభ్రంగా ఉంచడానికి పనిచేసే మూత్రపిండాలు సరిగ్గా పనిచేయకపోతే.. దాని ఎఫెక్ట్ రాత్రిపూట స్పష్టంగా కనిపిస్తుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. రాత్రిపూట మన శరీరంలో కనిపించే కొన్ని లక్షణాలు మన మూత్రపిండాలు ఆరోగ్యంగా లేవని చెప్పటానికి సంకేతాలు అంటున్నారు. అలాంటి లక్షణాల గురించి మనం తప్పక తెలుసుకోవాలి. ఎందుకంటే..ఒక్కోసారి మనం చేసే చిన్న నిర్లక్ష్యంతో భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది. కిడ్నీలు సరిగ్గా పనిచేసినప్పుడే మనం ఆరోగ్యం ఉండేందుకు దోహదపడుతుంది. లేదంటే..ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉంటున్నారు నిపుణులు. మీ కిడ్నీ సమస్యల్లో ఉందని చెప్పే కొన్ని సంకేతాలను ఇక్కడ చూద్దాం..

మీరు ఉదయం లేదా అర్ధరాత్రి నిద్ర లేచినప్పుడు మీ కాళ్ళు వాపుగా ఉంటే జాగ్రత్తగా ఉండాలని వైద్య ఆరోగ్య నిపుణులు చెబుతున్నారను. ఎందుకంటే..మూత్రపిండాలు సరిగ్గా పనిచేయకపోతే ఇలాంటి పరిస్థితి ఎదురవుతుందని అంటున్నారు. రాత్రిపూట మేల్కొని తరచుగా బాత్రూమ్‌కు వెళ్లాల్సి రావడం కూడా సాధారణ విషయం కాదని అంటున్నారు. రెండు నుండి మూడు గంటలకు లేస్తుంటే, మూత్రపిండాలు సామర్థ్యాన్ని కోల్పోతున్నాయని సంకేతం కావచ్చు అంటున్నారు. రాత్రి బాగా నిద్రపోయినా మీరు రోజంతా తల తిరుగుతున్నట్లు, నిరంతరం అలసిపోయినట్లు, నీరసంగా ఉన్నట్లు అనిపిస్తే మీ మూత్రపిండాలు మీ శరీరం నుండి టాక్సిన్స్ తొలగించలేకపోతున్నాయని అర్థం.

మూత్రపిండాలు తమ పనిని చేయడంలో విఫలమైనప్పుడు శరీరంలో ద్రవం పేరుకుపోతుంది. ఇది ఊపిరితిత్తులకు చేరుతుంది. నిద్రలో ఈ సమస్య గుర్తించదగినదిగా మారుతుంది. రాత్రి నిద్ర లేస్తే.. విశ్రాంతి లేకపోవడం, నిద్రపోవడంలో ఇబ్బంది, తరచుగా మేల్కొవడం, నిద్ర నాణ్యత సరిగా లేకపోవడం వంటివి మూత్రపిండాల సంబంధిత సమస్యకు సంకేతం కావచ్చు అంటున్నారు వైద్యులు. నిద్రలో తరచుగా కండరాల నొప్పులు, ఆకస్మిక కుదుపులు అలసటను మాత్రమే సూచిస్తాయి. అవి కాల్షియం, ఎలక్ట్రోలైట్ అసమతుల్యతను సూచిస్తాయి. ఇది మూత్రపిండాల వైఫల్యం వల్ల సంభవించవచ్చు. ఆరోగ్య నిపుణులు, ఇతర అధ్యాయనాల ద్వారా అందిన సమాచారం మేరకు ఈ వివరాలు అందిస్తున్నాం.. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. ఏదైనా సందేహాలు,సమస్యలు ఉన్నా వైద్యులను సంప్రదించడమే మంచిదని గమనించగలరు.

# పైనాపిలే కదా అని తీసిపారేయకండి.. ప్రయోజనాలు తెలిస్తే షాకవుతారు!



పైనాపిల్ మీ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఇందులోని విటమిన్ సి ముడుతలను తగ్గిస్తుంది. ఇది చర్మానికి హానిని కూడా నివారిస్తుంది. దీన్ని తీసుకోవడం వల్ల ముఖంలో మెరుపు పెరుగుతుంది. పైనాపిల్ శరీరంలో మంటను తగ్గించడం ద్వారా రోగనిరోధక శక్తిని పెంచుతుంది.. పైనాపిల్ పండు, జీర్ణక్రియకు సహాయం చేయడం నుండి రోగనిరోధక శక్తిని మెరుగుపరచడం వరకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. అలాగే, ఈ పండులో విటమిన్ సి, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. పరిశోధనలన్నీ క్యాన్సర్‌తో పోరాడటానికి, మీ చర్మం మెరుపును పెంచడంలో ఇది ఉపయోగపడుతుందని వెల్లడిస్తున్నాయి. దాని మరిన్ని ప్రయోజనాల గురించి తెలుసుకుందాం.

## పైనాపిల్ ప్రయోజనాలు ఏమిటి?

విటమిన్లు, ఖనిజాలతో సమృద్ధిగా: పైనాపిల్ పండులో విటమిన్లు, మినరల్స్ పుష్కలంగా ఉన్నాయి. ఇవి శరీరం రోజువారీ పనితీరుకు అవసరం. ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ న్యూట్రిషన్ అండ్ ఫుడ్ సైన్సెస్‌లో ప్రచురించబడిన పరిశోధన ప్రకారం, పైనాపిల్స్‌లో ఫైబర్, పొటాషియం, కాల్షియం కూడా తగిన మొత్తంలో ఉంటాయి. అందుకే దీన్ని తీసుకోవడం చాలా మంచిది. పైనాపిల్స్‌లో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి: మన శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో యాంటీఆక్సిడెంట్లు చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. కణాల నష్టంతో పోరాడుతుంది. అలాగే తీవ్రమైన వ్యాధుల నుండి రక్షిస్తుంది. అందుకే మీరు మీ ఆహారాన్ని మరింత ఆరోగ్యవంతంగా మార్చుకోవడానికి ఈ పండును తినవచ్చు. జీర్ణక్రియలో సహాయాలు: పైనాపిల్ పండు మరొక ప్రయోజనం ఏమిటంటే ఇది జీర్ణక్రియకు సహాయపడుతుంది. బరువు తగ్గడంలో కూడా సహాయపడుతుంది. ఫైబర్ అధికంగా ఉంటుంది: పైనాపిల్ ఫైబర్ గొప్ప మూలం. ఇది మలబద్ధకం సమస్యను తగ్గిస్తుంది. దీర్ఘకాలిక మలబద్ధకం సమస్యతో బాధపడే వారికి పైనాపిల్ పండు మంచి ఔషధం.


క్యాన్సర్ నివారించవచ్చు: పైనాపిల్ తినడం వల్ల క్యాన్సర్ నివారించవచ్చు. ఎందుకంటే చాలా క్యాన్సర్లు ఆక్సీకరణ ఒత్తిడి వల్ల వస్తాయి. పైనాపిల్‌లో ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించే గుణం ఉంది. తద్వారా క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అందుకే క్యాన్సర్ చికిత్సకు కూడా దీన్ని ఉపయోగిస్తారని అధ్యయనం చెబుతోంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది: పైనాపిల్ శరీరంలో మంటను తగ్గించడం ద్వారా రోగనిరోధక శక్తిని పెంచుతుంది. నొప్పిని తగ్గించే లక్షణాలు: పైనాపిల్‌లో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉన్నందున, ఇది నొప్పిని తగ్గిస్తుంది. ఫుడ్స్‌లో ప్రచురించబడిన ఒక అధ్యయనం ఆర్థరైటిస్ వల్ల కలిగే నొప్పికి చికిత్స చేయడానికి పైనాపిల్ మంచిదని పేర్కొంది. ఇది వెన్నునొప్పిని కూడా తగ్గిస్తుంది. ఇది ఋతు నొప్పిని కూడా తగ్గిస్తుంది. కానీ ఋతు చక్రం మొదటి మూడు రోజులలో తీసుకోవాలి. ఆరోగ్యకరమైన చర్మం మీ సొంతం అవుతుంది: పైనాపిల్ మీ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఇందులోని విటమిన్ సి ముడుతలను తగ్గిస్తుంది. ఇది చర్మానికి హానిని కూడా నివారిస్తుంది. దీన్ని తీసుకోవడం వల్ల ముఖంలో మెరుపు పెరుగుతుంది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణుల సలహాలు, సూచనల మేరకు అందించడం జరిగింది. ఏవైనా సందేహాలు ఉంటే నిపుణులను సంప్రదించండి.

# ఉదయాన్నే జీలకర్ర నీరు తాగితే ఎలాంటి లాభాలు ఉంటాయో తెలిస్తే ఆశ్చర్యపోతారు!



జీలకర్ర వాడకం ఆరోగ్య ప్రయోజనాలలో కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ప్రముఖ డైటీషియన్ ఆయుషి యాదవ్ మాట్లాడుతూ.. రోజూ జీలకర్ర నీటిని తాగితే అద్భుతమైన ప్రయోజనాలు లభిస్తాయని చెప్పారు. జీర్ణవ్యవస్థను బలోపేతం చేయడానికి, దాని నీటిని తాగడం చాలా ముఖ్యం.. జీలకర్ర ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఇది అందరి ఇళ్లలో ప్రతి వంటగదిలో అందుబాటులో ఉంటుంది. జీలకర్ర అనేది ప్రతి వంటల్లో ఉపయోగిస్తుంటారు. దీని వల్ల ఆహారం రుచిగా ఉండడమే కాకుండా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. జీలకర్ర వాడకం ఆరోగ్య ప్రయోజనాలలో కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ప్రముఖ డైటీషియన్ ఆయుషి యాదవ్ మాట్లాడుతూ.. రోజూ జీలకర్ర నీటిని తాగితే అద్భుతమైన ప్రయోజనాలు లభిస్తాయని చెప్పారు. జీర్ణవ్యవస్థను బలోపేతం చేయడానికి, దాని నీటిని తాగడం చాలా ముఖ్యం. జీలకర్ర నీటిని ఖాళీ కడుపుతో తాగితే శరీరంలోని అనేక వ్యాధులు నయమవుతాయి. బలహీనమైన శరీరాన్ని బలోపేతం చేయడంలో ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. దీన్ని రోజూ తాగడం వల్ల రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. ఇందులో అనేక రకాల పోషకాలు ఉంటాయి. ఇవి శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. జీలకర్రలో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. ఇది మీ వ్యాధిని నయం చేయడంలో మీకు చాలా సహాయపడుతుంది. మీరు ప్రతిరోజూ ఉదయం తప్పనిసరిగా జీలకర్ర నీటిని తాగాలి. ఇది శరీరంలో వాపులను తగ్గించడానికి కూడా పనిచేస్తుంది. ఇది మాత్రమే కాదు, వివిధ వ్యాధుల నుండి మిమ్మల్ని దూరంగా ఉంచడంలో ఇది చాలా సహాయపడుతుంది. అలాగే శరీరంలోని మురికిని తొలగిస్తుంది. చాలా మందికి శ్వాస సంబంధిత సమస్యలు చాలా ఉన్నాయి. మీరు ఖాళీ కడుపుతో ప్రతిరోజూ జీలకర్ర నీటిని తాగితే, మీరు శ్వాస ఆరోగ్యానికి సంబంధించిన అనేక సమస్యల నుండి బయటపడవచ్చు. శ్వాసకోశంలో ఉపశమనం కలిగించవచ్చు. మీరు దాని నీటిని చాలా వేడిగా తాగాల్సిన అవసరం లేదు. మీరు దానిని గోరువెచ్చగా మాత్రమే తాగాలి. జీలకర్ర నీటిలో యాంటీఆక్సిడెంట్ పదార్థాలు ఉన్నాయి. ఇది మీ శరీరాన్ని నిర్విషీకరణ చేయడంలో మీకు సహాయపడుతుంది. ప్రతిరోజూ ఉదయం నిద్రలేచిన తర్వాత ఈ నీటిని తాగాలి.

# కామెర్లు వచ్చినప్పుడు కళ్ళు, గోర్లు ఎందుకు పసుపు రంగులోకి మారుతాయి? కారణం ఇదే



కాలేయం చనిపోయిన కణాలను ఫిల్టర్ చేయలేనప్పుడు, రక్తంలో బిలిరుబిన్ పరిమాణం పెరగడం ప్రారంభమవుతుంది. ఇది శరీరంలోని ఇతర భాగాలకు చేరుకుంటుంది. దీనివల్ల శరీరంలోని అన్ని భాగాలలో పసుపు రంగు వస్తుంది. దీనిని కామెర్లు అంటారు. ఈ వ్యాధిని రక్త పరీక్ష.. కామెర్లు ఒక సాధారణ ఆరోగ్య సమస్య. ఇది సోకినప్పుడు శరీరంలో పసుపు రంగు కనిపించడం ప్రారంభమవుతుంది. దీని ప్రభావం కళ్ళ నుండి గోళ్ళ వరకు కనిపిస్తుంది. వాటిని విస్మరించడం వల్ల కొన్నిసార్లు శరీరంలో ప్రమాదకరమైన పరిస్థితి ఏర్పడుతుంది. కామెర్లు వచ్చిన తర్వాత కళ్ళు, గోళ్ళు ఎందుకు పసుపు రంగులోకి మారుతాయో తెలుసుకుందాం. ఈ లక్షణాలను చూసిన తర్వాత మనం ఎప్పుడు అప్రమత్తంగా ఉండాలి?

## అందుకే పసుపు రంగు కనిపిస్తుంది

ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం.. బిలిరుబిన్ ఎర్ర రక్త కణాలలో కనిపిస్తుంది. శరీరంలో అప్పుడప్పుడు ఎర్ర రక్త కణాలు ఏర్పడి చనిపోతాయి. కాలేయం చనిపోయిన కణాలను ఫిల్టర్ చేయడానికి పనిచేస్తుంది. కాలేయం చనిపోయిన కణాలను ఫిల్టర్ చేయలేనప్పుడు, రక్తంలో బిలిరుబిన్ పరిమాణం పెరగడం ప్రారంభమవుతుంది. ఇది శరీరంలోని ఇతర భాగాలకు చేరుకుంటుంది. దీనివల్ల శరీరంలోని అన్ని భాగాలలో పసుపు రంగు వస్తుంది. దీనిని కామెర్లు అంటారు. ఈ వ్యాధిని రక్త పరీక్ష ద్వారా గుర్తిస్తారు.

## ఈ లక్షణాలు కనిపిస్తాయి

కళ్ళు, గోర్లు, మూత్రం పసుపు రంగులోకి మారడం
చర్మం పసుపు రంగులో కనిపిస్తుంది
ఆకలి లేకపోవడం
వికారం
ఏమీ తినాలని అనిపించకపోవడం
కడుపు నొప్పి
అలసిపోయినట్లు అనిపిస్తుంది
బరువు తగ్గడం
ప్రారంభ దశలో వైరల్ జ్వరం సమస్య
చలిగా అనిపిస్తుంది
కడుపు నొప్పి
టారీ బ్లాక్ కలర్ స్టూల్స్
ఇలా మిమ్మల్ని మీరు రక్షించుకోండి:
కలుషితమైన ఆహారాన్ని నివారించండి
మద్యం సేవించవద్దు
మరిగించిన నీరు తాగాలి.
నూనె పదార్థాలను నివారించండి
కారంగా ఉండే ఆహారానికి దూరంగా ఉండండి
భోజనం చేసేటప్పుడు శుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించండి.
మీకు ఏవైనా లక్షణాలు కనిపిస్తే వైద్యుడిని సంప్రదించండి
కామెర్లు కారణంగా వచ్చే సమస్యలు
హెపటైటిస్ ఎ, బి, సి, డి, ఇ వంటి వైరల్ ఇన్ఫెక్షన్ల వల్ల ఈ సమస్య రావచ్చు.
పారాసెటమాల్ వంటి కొన్ని మందుల అధిక మోతాదు వల్ల ఇది జరగవచ్చు.
విషపూరిత పుట్టగొడుగుల వంటి విష పదార్థాల వినియోగం వల్ల ఇది జరగవచ్చు.
ఈ పరిస్థితి గిల్బర్ట్ సిండ్రోమ్, డుబిన్-జాన్సన్ సిండ్రోమ్ మొదలైన పుట్టుకతో వచ్చే రుగ్మతల వల్ల తలెత్తవచ్చు.
పిత్త వాహిక లేదా పిత్తాశయ రాళ్ళు అడ్డుకోవడం వల్ల కూడా కామెర్లు వస్తాయి.
కాలేయ క్యాన్సర్

## ఇది కాలేయాన్ని దెబ్బతీస్తుందా?


కామెర్లు కాలేయాన్ని దెబ్బతీస్తాయి. ఈ వ్యాధికి కారణాన్ని తెలుసుకోవడం ముఖ్యం. కాలేయం సరిగ్గా పనిచేయలేనప్పుడు బిలిరుబిన్ శరీరం నుండి బయటకు రాదు. శరీరంలో దాని స్థాయి పెరుగుతుంది. అటువంటి పరిస్థితిలో కామెర్లతో పాటు ముదురు మూత్రం, తేలికపాటి మలం, అలసట, వికారం లేదా వాంతులు వంటి లక్షణాలు కనిపిస్తే, అది కాలేయం దెబ్బతిన్నట్లు సంకేతం కావచ్చు.

# పుస్తక సమీక్ష




ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో సకాలంలో వర్షం పడితే రైతులకు సంబరం. ఏ కారణంతోనైనా వరుణుడు అలిగితే రైతుల కంట్లో కన్నీళ్ల ధారలే. వర్షచ్ఛాయ ప్రాంతం కావడంతో ఈ జిల్లాలో వాన కోసం కళ్లలో వత్తులు వేసుకుని ఎదురుచూస్తుంటారు. గంగుల నరసింహారెడ్డి 'వాన కురిసింది' కథా నేపథ్యం ఈ వాతావరణమే. ఈ కథలో రైతు అనంతరెడ్డి తన పంటకు అదునైన వానకోసం ఎదురుచూస్తుంటాడు. ఇల్లేమో వానొస్తే కురిసే మట్టిమిద్దె. కూతురు, అల్లుడు తొలిరాత్రి సందర్భంలో వానజల్లు మొదలవుతుంది. ఓవైపు ఇల్లు కురుస్తుంటుంది. దీంతో ఆ కొత్తజంట వాన కురవడమే ముఖ్యమని తమ సమాగమాన్ని వాయిదా వేసుకుంటుంది. రైతు సంతోషమే ప్రధానమని చాటుతుందీ కథ. ఈ సంకలనంలోని మరో 13 కథలు.. దేనికవే ప్రత్యేకం. రాత్రివేళ ఎన్నో భయాల మధ్య సమాజంలో ఓ వివాహితకు భద్రత కలిగినా, ఇంట్లో భర్త అనుమానించిన వైనం 'కుళ్లిన సంఘం'లో కనిపిస్తుంది. పల్లెల్లో కులాధిపత్యం నీడన బడుగుల బాధలను 'ప్రశ్న' కళ్లకు కడుతుంది. బ్యాంకులిచ్చే చాలీచాలని రుణాలతో చిన్న రైతులకు ఎదురయ్యే విపత్కర పరిస్థితిని 'ఎ లోన్ స్టోరీ' వివరిస్తుంది. పిరికితనానికి, మంచితనానికి మధ్య తేడాను 'రాముడు మంచి బాలుడు' తేటతెల్లం చేస్తుంది. 'ఒడిబియ్యం' మనుషుల మధ్య అనుబంధాలే ముఖ్యమని చాటుతుంది. 'కొనుక్కోవాలి' కథ వృద్ధులైన తల్లిదండ్రులు పిల్లల ఆప్యాయతను ఎలా పొందాలో వెల్లడిస్తుంది. వృద్ధాశ్రమం నుంచి సొంతూరు వెళ్లిన మనిషి తన మిత్రులతో ఆనందంగా గడపడానికి ఏ నిర్ణయం తీసుకున్నాడో 'శిథిల సంధ్యలో చిరుదీపం' తెలుపుతుంది. గంగుల నరసింహారెడ్డి వివిధ సందర్భాల్లో రాసిన ఈ కథలు పాఠకుల్లో మంచిని పెంచేలా సాగుతాయి.


# 20 ఏళ్ల 'భద్ర'.. ఈ హిట్ సినిమాను మిస్ చేసుకున్న ఇద్దరు స్టార్ హీరోలు




రవితేజ కెరీర్‌లోనే బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది 'భద్ర'. ఈ సినిమా కథను ఇద్దరు హీరోలు వదులుకున్నారు. వాళ్లెవరంటే..రవితేజ హీరోగా బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వచ్చిన చిత్రం 'భద్ర'. నేటికి ఈ సినిమా విడుదలై 20ఏళ్లు పూర్తయింది రొమాంటిక్ యాక్షన్ డ్రామాగా ప్రేక్షకులను అలరించిన ఈ సినిమా కథను అల్లు అర్జున్ , ఎన్టీఆర్ ఇద్దరూ మిస్ చేసుకోవడంతో రవితేజ అకౌంట్‌లోకి వెళ్లింది."భద్ర' సినిమా కథను బోయపాటి మొదట నాకు చెప్పారు. నాకు ఆ కాన్సెప్ట్ చాలా నచ్చింది. కానీ, డేట్స్ కుదరకపోవడంతో దాన్ని వదులుకోవాల్సి వచ్చింది. అప్పుడు ఆర్య సినిమా సెట్స్‌పై ఉంది. అది పూర్తి చేయడానికి చాలా సమయం పడుతుందని బోయపాటికి చెప్పాను. ఈ కథను దిల్‌రాజుకు చెప్పడంతో ఆయన ఈ సినిమాను నిర్మించారు. దిల్‌రాజుకు కథ చెప్పాను కాబట్టే ఆ సినిమాలో థ్యాంక్స్ కార్డు కూడా నాపేరు మీద పడింది" అని అల్లు అర్జున్ చెప్పారు. అప్పటినుంచి బోయపాటి - బన్నీ కాంబినేషన్‌లో ఎన్నో కథలు మధ్యలోనే ఆగిపోయాయి. చివరకు వీరిద్దరి కాంబోలో 'సరైనోడు' వచ్చింది.అలాగే ఈ సినిమా కథ చేయడానికి ఎన్టీఆర్‌కు కూడా కుదరకపోవడం గమనార్హం. ఈ విషయాన్నే ఆయనే స్వయంగా చెప్పారు. "భద్ర' సినిమా కథను బోయపాటి నాకు వినిపించినప్పుడు నిజంగా భయపడ్డాను. ఆయన కథ చెప్పే విధానం కూడా నన్ను భయపెట్టింది. ఆరోజు ఆయన వివరించిన తీరుకో లేదంటే కథకు నేను కనెక్ట్ కాలేకనో భద్రను వదులుకున్నాను. కానీ.. ఆ సినిమా చేయలేకపోయినందుకు ఇప్పటికీ బాధపడుతుంటాను. ఈ విషయం చెప్పడానికి నేనేం మొహమాటం పడడం లేదు" అని ఎన్టీఆర్ ఓ సందర్భంలో చెప్పారు. వీరిద్దరి కాంబినేషన్‌లో 'దమ్ము' సినిమా వచ్చి హిట్‌ను సొంతం చేసుకున్న విషయం తెలిసిందే.రవితేజ సరసన మీరా జాస్మిన్ నటించిన 'భద్ర' యూత్‌ను ఆకట్టుకుంది. ఆపదలో ఉన్న అమ్మాయిని రక్షించే యువకుడి కథగా ఇది రూపొందింది. ఈ సినిమాలోని పాటలు ఇప్పటికీ సోషల్ మీడియాలో వినిపిస్తూనే ఉన్నాయి. తెలుగులో సూపర్ హిట్ కావడంతో హిందీ, తమిళ్‌లోనూ రీమేక్ చేశారు.

# సిందూరం ఎక్కడ అని ప్రపంచం అడుగుతోంది

## పహల్గాం ఉగ్రదాడిపై అమితాబ్ బచ్చన్ భావోద్వేగ పోస్ట్




కశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడి ఘటన యావత్ భారతదేశాన్ని కలచివేసింది. ఈ ఘటనకు ప్రతీకారంగా పాకిస్తాన్‌పై భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టిన విషయం తెలిసిందే. ఈ పహల్గాం ఘటన, ఆపరేషన్ సిందూర్‌లపై ఇప్పటికే పలువురు ప్రముఖ నటీనటులు స్పందించారు. తాజాగా ప్రముఖ నటుడు అమితాబ్ బచ్చన్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. "భార్యతో కలిసి వేసవి సెలవుల కోసం పహల్గాం వెళ్లిన భర్తను ఉగ్రమూక కాల్చి చంపింది.తన భర్తను చంపవద్దని ఆ భార్య ఎంతగానో ఏడుస్తూ, ప్రాధేయపడినా ఆ ఉగ్ర ఉన్మాది వినలేదు. ఆమె కళ్ల ముందే భర్తను అతి కిరాతకంగా కాల్చి చంపాడు. ఆమెను విధవరాలిని చేశాడు. భర్త మరణాన్ని తట్టుకోలేని ఆ భార్య... తనను కూడా చంపేయమని అడిగినా... 'నిన్ను చంపను... వెళ్లి చెప్పుకో..' అని ఆ రాక్షసుడు అన్నాడు. నా కుమార్తెలాంటి ఆమె మానసిక స్థితి చూస్తుంటే .. 'ఆమె వద్ద చితాభస్మం ఉన్నా... సిందూరం ఎక్కడ అని ప్రపంచం అడుగుతోంది' అని మా నాన్న (హరివంశ్ రాయ్ బచ్చన్) రాసిన ఓ పద్యంలోని వాక్యం నాకు గుర్తొచ్చింది. అందుకే నేను నీకు సిందూరం ఇస్తున్నా... అపరేషన్ సిందూర్... జై హింద్... భారత సైన్యమా... ఎప్పటికీ ఆగకు... వెనకడుగు వేయకు" అంటూ భావోద్వేగమైన ?పోస్ట్‌ను షేర్ చేశారు అమితాబ్ బచ్చన్.





# సాయిపల్లవి గురించి ఇవి మీకు తెలుసా?



సాయిపల్లవి అసలు పేరు సాయిపల్లవి సెంథామరై కన్నన్.
తమిళనాడులో కోటగిరిలో జన్మించింది




1992 మే 9న బడగ కమ్యూనిటీలో పుట్టింది.
ఈమె ట్రైన్డ్ డ్యాన్సర్ కాదు



కస్తూరి మాన్ (2005), ధామ్ ధూమ్ (2008) సినిమాల్లో జూనియర్ ఆర్టిస్ట్ గా చేసింది.
2015లో వచ్చిన మలయాళ చిత్రం 'ప్రేమమ్'తో హీరోయిన్ అయిపోయింది




తెలుగులో ఈమె చేసిన మొదటి సినిమా ఫిదా.
ఒక్క మూవీతో టాలీవుడ్ లో ఓవర్ నైట్ స్టార్ అయిపోయింది




ప్రస్తుతం పాన్ ఇండియా మూవీ 'రామాయణ్'లో సాయిపల్లవి సీత పాత్ర
ఇది గనక హిట్ అయితే ఈమె రేంజ్ ఎక్కడికో వెళ్లిపోవడం గ్యార



సాయిపల్లవికి పూజా కన్నన్ అనే చెల్లి ఉంది.
ఈమె గతేడాది ప్రేమ వివాహం చేసుకుంది.
పూజా గతంలో ఓ తమిళ సినిమాలో నటించింది

# అందాలతో సెగలు పుట్టిస్తున్న సాక్షి మాలిక్..



Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com